ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 31, మార్చి 2026 | 16 పేజీలు




# అలుగు నిర్మాణంలో.. అంతులేని.. అవినీతి!

జలగం కృషివల్ల రూ.33కోట్ల మంజూరు

మొక్కుబడి పనులు చక్కబెట్టి నిధులు మింగేస్తారా

వాగుల్లో దుబ్బఇసుకతో నాణ్యత ప్రశ్నార్థకం

కాంక్రీట్ పోర్షన్‌కి ఇదే ప్రధానం కదా

సైట్‌లో వర్కర్లే ఇంజనీర్లు

పనికిమాలిన సరుకుని తిరస్కరించామన్న అధికార్లు

వరదల్లో కొట్టుకుపోయిన ప్రాజెక్ట్‌ని ఇలాగేనా కట్టేది

మాజీమంత్రి వద్ద ఆయకట్టురైతుల ఆవేదన

జాతీయ ఎస్‌టి కమీషన్‌లో ఫిర్యాదుకి రంగం సిద్ధం

మంజూరు కాకున్నా బావుణ్ణంటూ ఓ విభాగ నిర్వేదం

## వెంగళరావుసాగర్ పునరుద్ధరణ అస్తవ్యస్తం




వాగుల్లోని పనికిమాలిన దుబ్బ ఇసుక

అశ్వారావుపేట/చంద్రుగొండ/ప్రభాతవార్త

దివంగత నేత జలగం వెంగళరావు ముఖ్యమంత్రి హోదాలో ఆనాడు ప్రత్యేక శ్రద్ధతో కట్టించిన వెంగళరావు ప్రాజెక్ట్ భవిష్యత్తు స్వార్ధపరుల దురాశకు బలైపోతున్నదా..,అంటే తాజా సంఘటనలు అందుకు ఊతమిస్తున్నాయి. చండ్రుగొండ మండలం సీతాయగూడెం సమీపంలో నిర్మించబడిన ప్రతిష్ఠాత్మక ఈ సాగునీటి వనరు చుట్టుపక్కల 3000 ఎకరాలదాకా జీవనాధారం. 2024 జూలై వరదల్లో పెదవాగుతోబాటు ఇదీ పూర్తిగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. తన తండ్రి వెంగళరావు

## మాట వినకపోతే..

### ఖమ్మం కార్పొరేషన్‌లో కార్పొరేటర్ల దౌర్జన్యం!

# బెదిరింపులా..?




ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

ఖమ్మం కార్పొరేషన్లో పనిచేస్తున్న ఉద్యోగుల పట్ల కొంత మంది కార్పొరేటర్లు వ్యవహారిస్తున్న తీరు రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఖమ్మం కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఉద్యోగిని సరెండర్ చేయాలని పార్టీలకు అతీతంగా కార్పొరేటర్లు ఐక్య మైయి ఉన్నతాధికారులకు పిర్యాదు చేయడం ఖమ్మం లో ఇప్పుడు హాట్ టాపిక్

ఉద్యోగులపై రాజకీయ పెత్తనం..

ఖమ్మం కార్పొరేషన్‌లో హాట్ టాపిక్!

సరెండర్ డ్రామా వెనుక అసలు రాజకీయ ఎత్తుగడలేనా?

కార్పొరేటర్లు జులో ఉద్యోగులు..

ఖమ్మంలో ముదురుతున్న వివాదం!

ఫిర్యాదుల్లేకుండానే ఉద్యోగిపై చర్యల ఒత్తిడి.. సంచలనం!

ఐపిఎస్ కమిషనర్ ఉన్నా.. కార్పొరేటర్ల హవా ఆగట్లేదా?

ఉద్యోగులను టార్గెట్ చేస్తున్నారా..? కార్పొరేటర్లపై ఆరోపణల వెల్లువ!

ఖమ్మం కార్పొరేషన్‌లో 'సరెండర్' లేఖ కలకలం!

రాజకీయ జోక్యంతో ఉద్యోగుల ఆత్మగౌరవానికి ముప్పు!

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి ఖమ్మం వివాదం.. ఇక ఏం జరుగుతుంది

## ఆర్ అండ్ బి లో బ్రాండ్ అంబాసిడర్ గా వెలిగిన

# తానేశ్వర్

### నేడు 33 ఏళ్ల సర్వీస్‌కు "తానేశ్వర్"విరామం...




సత్తుపల్లి మార్చి 30

ప్రభాతవార్త

రోడ్లు భవనాలు శాఖలో తొలిసారిగా అసిస్టెంట్






# "అలుగు" నిర్మాణంలో అంతులేని అవినీతి !

## మొదటి పేజీ తరువాయి..

శ్రమఫలితమైనందున.,పునరుద్ధరణకోసం మాజీ మంత్రి జలగం ప్రసాదరావు చేసిన కృషికి ప్రస్తుతం రూ.33కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి విడుదలయి పనులు మొదలెట్టారు. ఐతే ఇందులో భారీ అవినీతి చోటుచేసుకున్నదంటూ అనేకమంది ఆయకట్టు రైతులు కొద్దిరోజులుగా ఓ మాజీ మంత్రిని నేరుగా కలిసి ఫిర్యాదు చేస్తు న్నట్లు జరుగుతున్న ప్రచార నేపథ్యంలో కొన్ని పత్రికలూ సోమవారం స్పందించడంతో అసలు సంగతేంటో ప్రత్యక్షంగా తెలుసుకునేం దుకు సీతాయగూడెం సాగర్ సైట్‌ని పరిశీలించగా అనేక లొసుగులు కనిపించాయి. రాష్ట్రంలోనే ఇది ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కాబట్టి.., అందునా అత్య ధిక నిధుల మంజూరుండబట్టి., విధిగా ఇందులో ఏ లోపాలున్నా ప్రజలముం దుంచడం మా ధర్మ మని ఈ వార్తని అందించడం జరుగుతున్నది.

### యదేచ్ఛగా పనికిమాలిన ఇసుక వినియోగం

కాంట్రాక్టర్ల జేబునుంచి చేస్తున్న ఖర్చు కాదిది. ప్రజాధనమనే సంగతిని పూర్తిగా విస్మరించి ఇక్కడ ప్రస్తుతం జరుగుతున్న భారీ "అలుగు" నిర్మాణంలో పనికిమాలిన ఇసుకని బరితెగించి మరీ వాడేస్తున్నారనే ఆరోపణలు చాలా తీవ్రమైనవి. సైట్‌లో ఈ దుబ్బ ఇసుక కుప్పలు పెద్దఎత్తున దింపుకోబడ్డాయి. అక్కడ ఈ కుప్పలు ఉన్నంత మాత్రాన ఇప్పటికే 50శాతానికి పైగా పూర్తయిన "అలుగు" కాంక్రీట్ పోర్షన్లో ఈ దరిద్రాన్నే వాడి ఉంటారని మీరు ఎలా ధృవీకరిస్తారంటూ..,అటు కాంట్రాక్టర్లో..లేదా ఇరిగేషన్ ఇంజనీర్లో మమ్మల్ని నిలదీయవచ్చు. నిజమే మాకు ఎదురుకాబోయే ఈ ప్రశ్న కన్నా ముందుగా ఇంజనీర్లు చెప్పాల్సిన సమాధానాలు చాలా ఉన్నాయి. అవేంటో తెలుసా...,1) గోదారి నదిలోని ఇసుక కాకుండా పనికిమాలిన వాగుల్లోని ఇసుకని వాడేస్తున్నారు ఇదేమిటండీ.. అంటూ..ఓ ఇంజనీర్‌తో ప్రభాతవార్త సోమవారం సాయంత్రం ఫోన్‌లో మాట్లాడినప్పుడు ఆయన ఇలా అన్నారు. "ఈ విషయంలో మేము పలు మార్లు అలాటి ఇసుక వాడకం కూడదని రిమార్క్ చేసి రిజెక్ట్ చేశాం". ఇదీ ఆ సార్ నిజాయితీగా వెల్లడించిన అంశం. అంటే దుబ్బ ఇసుకని వాడేందుకు కాంట్రాక్టర్ తీవ్ర ప్రయత్నం చేసినట్లు అర్థమవుతుంది. అసలు వాళ్ళు సైట్‌లోకి తీసుకురావడానికి ఎంత ధైర్యం ఉండాలి. ఇంజనీర్లు ఇచ్చిన అలుసు కాదా. పైగా ఏ సందర్భంలో ఏరోజున ఈ పనికిమాలిన వాగుల్లోని ఇసుకని "రిజెక్ట్" చేశారో ఖచ్చితంగా వెల్లడించాలి. సరే తిరస్కరించారే అనుకుందాం., అలాంటప్పుడు ఈరోజున కూడా అంటే 30.03.2026 తేదీన సయితం వర్క్‌ప్రాం తంలో ఇలాంటి సరుకే పెద్దఎత్తున రాసులు పోసి ఎందుకున్నది. దాన్ని గమనిస్తే నాణ్యత ఎంత దారుణంగా ఉన్నదంటే అన్నీ రాళ్ళు అంతా దుబ్బ. ఇంజనీర్ రిజెక్ట్ చేసినంత మాత్రాన కాంట్రాక్టర్ నిబద్ధతగా ఆ సరుకుని కాంక్రీట్‌లో వాడలేదని గ్యారం టీ ఏమిటి. ఖచ్చితంగా తోసేసే ఉంటారు. అసలు అంత పెద్దమొత్తంలో వాగుల్లోని దుబ్బ ఇసుకని అక్కడ డంప్ చేయడంలో ఉద్దేశ్యమేంటి. ఆమాటకొస్తే ఇంజ నీర్లు దగ్గరుండి ఎగ్జిక్యూట్ చేస్తున్నారా అంటే అసలు వీళ్ళతో కాంట్రాక్టర్‌కి పనేలేకుండా సాగుతున్నదట.

### డబాయిస్తే సాంకేతిక పరీక్షలున్నాయి జాగ్రత్త

మీరు కాంక్రీట్‌లో పోసేసినంతమాత్రాన దాన్ని దాచేశామనుకుంటే పొరపాటు. ఆ పని పూర్తయ్యాక కూడా అందులో కలిసిన ఇసుక నాణ్యతని పసిగట్టేందుకు "స్పెషలైజ్డ్ ఫోరెన్సిక్ లేబరేటరీ మెథడ్స్" అందుబాటులో ఉన్నాయి. అందులో మొదటిది "ఫొటోగ్రాఫిక్ ఎనాలిసిస్ (ఎఎస్‌టిఎం సి 856)" చేస్తే కాంక్రీట్‌లో మిళితమైంది నదుల్లోని ఇసుకా లేక క్రషర్ లేదా వాగుల్లోని యూనిఫామిటీ లేని పార్టికల్సా అనేది ఇట్టే తేలిపోతుంది. అదేవిధంగా "నాన్‌డిస్ట్రక్టివ్ టెస్టింగ్(ఎన్‌డిటి), "కాంప్రెసివ్ స్ట్రెన్త్ కోర్‌టెస్ట్" లాంటి అనేక ఆధునిక పద్ధతుల్లో బండారాన్ని బయటపెట్టే వీలున్నది. కాబట్టి ఈ పరిస్థితిని ఇంజనీర్లు ఎదుర్కోనాల్సిన సందర్భం బహుశా ఢిల్లీ స్థాయినుంచీ ఎదురుకావచ్చు. కాబట్టి రేపటినుంచీ ఇందులో వాడిన కాంక్రీట్ చిప్స్, గోదారి ఇసుక లీడ్, స్టీల్ నాణ్యత వంటి అనేక అంశాలపై లోతైన అధ్యయనంతో కూడిన విశ్లేషణలు అందించడం జరుగుతుంది.

### జాతీయ ఎస్‌టి కమీషన్‌లో ఫిర్యాదు

వెంగళరావుసాగర్ ప్రాజెక్ట్ పునరుద్ధరణ పనుల్లో అవినీతి పెచ్చుమీరిందంటూ (వాస్తవాలు విచారణలో మాత్రమే ధృవపడతాయి. ప్రస్తు తానికి ఇవి ఆరోపణలు మాత్రమే) జాతీయ ఎస్‌టి కమీషన్‌కి ఫిర్యాదు చేసేం దుకు రంగం సిద్ధమవుతున్నట్లు అత్యంత విశ్వసనీయ సమా చారం. తక్షణం ఈ పనులపై సాంకేతిక అధ్య యనం జరిపి, అలుగు కాంక్రీట్‌లో వినియోగించిన మెటీరియల్‌కి., ఎస్టిమేషన్‌కి మధ్యనున్న అంతరాన్ని బహిర్గతం చేయాలనేది సంకల్పమంటున్నారు. ఇది చాలా పెద్ద స్థాయిలో గందరగోళం కానున్నసూచనలు కనిపిస్తున్నాయి. ఏది ఏమైనా సంపూర్ణ అధ్యయనం జరిగితే తప్ప ఆరోపణలు నిజమా కాదా అని తేలదు. కాకపోతే ఓ ఇంజనీరే నాసిరకం ఇసుకని "రిజెక్ట్" చేశామని చెప్పినందున ఈ పాయింట్ చుట్టూతానే వ్యవహారం ముదిరిపాకాన పడుతుంది.

# మాట వినకపోతే బెదిరింపులా..?

## మొదటి పేజీ తరువాయి..

అయింది. ఇదే విషయం ఇటు ఉద్యోగావర్గాల్లో అటు రాజకీయ నాయకుల మధ్య వివాదానికి దారి తీసింది.ఒక ఐఏఎస్ అధికారి కమిషనర్ గా ఉన్నప్పటికీ ఉద్యోగులపై రాజకీయ నాయకుల బెదిరింపులు, వత్తిడి అధికంగా ఉంటుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీకి చెందిన కొంతమంది కార్పొరేటర్లు ఖమ్మం కార్పొరేషన్ లో వివిధ విభాగాల్లో పని చేసే ఉదోగులు, పలువురు అధికారులపై నేరుగా పెత్తనం చేస్తున్నారని విమర్శలు వెలివెత్తుతున్నాయి. గతంలో అధికారంలో ఉన్న పార్టీకి చెందిన కార్పొరేటర్లు కూడా వీరికి ఏమాత్రం తగ్గకుండా తమదైన శైలిలో వారి పనులను చేసుకొనే క్రమంలో మున్సిపల్ ఉద్యోగులపై ఒత్తిడి చేస్తున్నారని తెలుస్తుంది. కార్పొరేటర్లు ఏ పని చెప్పినా వెంటనే ఉద్యోగులు చేయాలి లేదంటే వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడం పరిపాటిగా మారింది. ఈ విషయంపై కార్పొ రేషన్ ఉన్నతాధికా రులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు సమా చారం. కార్పొరేషన్ లో అధికార పార్టీకి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు అన్ని విభాగాలకు చెందిన అధికారులపై పెత్తనం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. తమ మాట వినకపోతే నగర మేయర్ కు, కమిషనర్ కు తప్పుడు సమాచారం ఇస్తూ ఉద్యోగులను వేధిస్తున్నారని సంబంధిత ఉద్యోగులు మేయర్ కు తెలియజేసినట్లు విశ్వసనీయ సమాచారం. అదే కార్పొరేటర్లపై మేయర్ కూడా ఆగ్రహం గా ఉన్నారని వారి వ్యవహార శైలి పైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మేయర్ ఫిర్యాదు చేశారని తెలుస్తుంది. అయితే తెలంగాణలోనే అతిపెద్ద కార్పొరేషన్ అయిన ఖమ్మం కార్పొరేషన్ కు గత ప్రభుత్వం నుండి కూడా ఐఏఎస్ అధికారులే కమిషనర్లుగా ఉంటున్నారు. అయినప్పటికీ ఖమ్మం కార్పొరేషన్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల తీరు ఉన్నతాధికారులకు తలనొప్పిగా మారుతుంది. వీరితోపాటు అవుట్ సోర్సింగ్ విధానం లో పనిచేసే ఉద్యోగులు కొంత మంది ఎక్కువ రోజుల నుండి కార్పొరేషన్ లో తిష్ట వేయడం, వారికీ రాజకీయ నాయకుల అండలు ఉండటం వలన సమస్యలు ఉత్పన్నమవుతు న్నాయని రెగ్యులర్ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వారి లిమిట్ లో పని చేయకుండా వారికి సంబంధం లేని విష యాలలో జోక్యం చేసుకోవడం వలన సమస్యలు తలెత్తు తున్నాయని ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. అయితే ఇటీవల జరిగిన ఖమ్మం కార్పొరేషన్ పాలకవర్గ సమావేశంలో కార్పొరేటర్ల వ్యవహరించిన శైలి వివాదాస్పదంగా మారింది. ఖమ్మం కార్పొరేషన్ లో ఆర్వోగా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ ను సరెండర్ చేయాలని కార్పొరేటర్లు సంతకాలు చేసిన లేఖను కమిషనర్ కు అందజేశారు. ఇది కాస్త ఉద్యోగులు, కార్పొరేటర్ల మధ్య చిచ్చు రేపింది. ఉద్యోగుల విధి నిర్వహణలో కార్పొరేటర్లు అధిక జోక్యం చేసుకోవడం ఏమిటని ఉద్యోగ సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ ఉద్యోగులు విధి నిర్వహణలో ఏమైనా తప్పులు చేస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చు కానీ నేరుగా ఫలానా ఉద్యోగి ని సరెండర్ చేయాలని పార్టీలకు అతీతంగా కార్పొరేటర్లు ఏకమై లేఖను అందించడం కొత్త వివాదానికి తెర లేపింది.దీని వెనక ఉన్న రాజకీయ ఎత్తుగడ ఏమిటి అని కొందరు ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ఫలానా ఉద్యోగి పలానా శాఖలో ఉండాలని కార్పొరేటర్లు నిర్ధారించడం సరైనది కాదని, కార్పొరేటర్లు తమ ఇష్టానుసారంగా ఏది ఆదే శిస్తే దానిని చేయడం ఉద్యోగుల పని కాదని, ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ నిబం ధనలను అనుసరించి మాత్రమే పనిచేయాల్సి ఉంటుం దని ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఇక్కడే ఉద్యోగులకు, కార్పొరేటర్లకు మధ్య వివాదాలు తలె త్తుతున్నాయి. ఐఏఎస్ అధికారి కమిషనర్ గా ఉన్న ప్పటికీ కూడా ఇలాంటి తప్పుడు దోరణలు రావ డం పట్ల ఉద్యోగ సంఘాల నాయకులు ఆశ్చర్యం వ్య క్తం చేస్తున్నారు. ఉద్యోగులపై కార్పొరేటర్లు పెత్తనం చేయా లని అనుకోవడం సరైంది కాదని ఆ పనిని ఉన్న తాధి కారులుచూసుకుంటారని నాయకులు పేర్కొంటున్నారు.

### ఫిర్యాదు లేదు.. ఆరోపణలు లేవు......

ఖమ్మం కార్పొరేషన్ లో డిప్యూటేషన్ పై పనిచేస్తున్న ఉద్యోగి సుధాకర్ పై ఎవరు ఎలాంటి అవినీతి ఆరోపణలు కానీ ఫిర్యాదులు కానీ ఉన్నతాధికారులకు చేయలేదు. కానీ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కార్పొరేటర్లు మాత్రం సాక్షాత్తు జిల్లా కలెక్టర్ సమక్షంలో మిగిలిన కార్పొరేటర్లతో సంతకాలు చేయించి సుధాకర్ ను సరెండర్ చేయాలని లేఖను అందజేయడం వివాదానికి మూల కారణమైంది. సంబంధిత ఉద్యోగి ఏమైనా అక్రమాలకు పాల్పడినా లేదా ఏ వ్యక్తినైనా ఇబ్బంది పెట్టినట్లయితే సంబంధిత వ్యక్తులు పై అధికారులకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. లేదా కార్పొరేటర్ల కైనా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చు.కానీ అలాంటిది ఏమీ లేకుండా కొంతమంది కార్పొరే టర్లకు ఆయన వ్యవహార శైలి నచ్చకపోవడంతో అతనిని ఎలాగైనా ఇక్కడి నుండి వేరే చోటికి పంపించాలనే దురు ద్దేశంతో కార్పొరేటర్లు వ్యవహరించారని ప్రచారం జరుగుతుంది. వారి వ్యక్తిగత స్వలాభం కోసం ఉద్యోగులను బలి చేయవద్దని,ఉద్యోగుల విధుల పట్ల రాజకీయ నాయకుల జోక్యం లేకుండా చూడాలని, ఉద్యోగు లను మానసికంగా వేధిస్తున్న కార్పొరేటర్ల పై చర్యలు తీసుకోవాలని, ఉద్యోగుల విధి నిర్వహణలో కార్పొరేటర్లు గాని వారి అనుచరులు గాని జోక్యం లేకుండా చేయాలని కోరుతూ టీఎన్జీవోస్ జిల్లా నాయకులు ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ కు కమిషనర్ అభిషేక్ అగస్తేను కలిసి వినతిపత్రం అందజేశారు..ఆ వెంటనే ఖమ్మం కార్పొరేషన్ కు సంబంధించి అన్ని యూనియన్ల ఉద్యోగులతో కలిపి జేఏసీని ఏర్పాటు చేశారు. ఉద్యోగుల సమస్యలు ఉంటే వారి మధ్య ఏమైనా వివివాదాలు నెలకొంటే ఉద్యోగ సంఘాల నాయకుల దృష్టికి తీసుకురావాలని అంతేకానీ రాజకీయ నాయకుల జోక్యం కోరవద్దని టీఎన్జీవో నాయకులు మున్సిపల్ ఉద్యోగులకు సూచించారు.అధికారంలో ఏ పార్టీ ఉన్నప్పటికీ ఉద్యోగులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే పని చేయాలి తప్ప రాజకీయ నాయకుల మెప్పు కోసం పని చేస్తే ఉద్యోగులు నష్టపోయే ప్రమాదం ఉందని టీఎన్జీవో నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగులు ఒకరిపై మరొకరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసుకోవడం వలన చులకన అవుతారే తప్ప ముందుకు సాగలేరని, ఏమైనా సమస్యలు ఉంటే సామరస్యంగా ఉద్యోగ సంఘాల నాయకుల సమక్షంలో పరిష్కరించుకోవాలని అన్నారు.ఈరోజు ఒక ఉద్యోగిపై కొంతమంది కార్పొరేటర్లు ఉద్దేశపూర్వకంగానే ఫిర్యాదు చేశారని అదే పద్ధతి కొనసాగితే భవిష్యత్తులో అందరికీ అది వర్తిస్తుందని ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని టీఎన్జీవో నాయకులు ఖమ్మం మున్సిపల్ ఉద్యోగులకు సూచించారు.ఏది ఏమైనా ఖమ్మం కార్పొరేషన్ లో ఉద్యోగులు, కార్పొరేటర్ల మధ్య తలెత్తిన వివాదం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ వివాదం ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులతో పాటు ఖమ్మం కు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు దృష్టికి కూడా వెళ్లినట్లు తెలుస్తుంది.మునుముందు మంత్రి తుమ్మల ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను ఇంతటితోనే ముగిస్తారా లేదంటే కొనసాగిస్తారో వేచి చూడాలి.

# ఆర్ అండ్ బి లో బ్రాండ్ అంబాసిడర్‌గా వెలిగిన "తానేశ్వర్"..

## మొదటి పేజీ తరువాయి..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా బాధ్యతలు స్వీకరించి అంచలంచెలుగా జిల్లాస్థాయి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా (ఈ ఈ) పదోన్నతి పొంది ఆర్ అండ్ బి శాఖలో 33 సంవత్సరాలు సుదీర్ఘ కాలం విధులు నిర్వహించి నేడు సత్తుపల్లి డివిజన్,ఆర్ అండ్ బి ఈ ఈ గా పదవీ విరమణ చేస్తున్న గుడిపుడి తానేశ్వర్ ఆ శాఖలో కిందిస్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతస్థాయి అధికారులు వరకు మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకొని బ్రాండ్ అంబాసిడర్ గావెలుగొందారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మట్టి రోడ్లునీ బిటి రోడ్లుగా, మారుమూల గ్రామాల్లో వాగులు వంకలు వల్ల రాకపోకలులేని ప్రాంతాల్లో బ్రిడ్జిల్ని నిర్మించడంలో తానేశ్వర్ ప్రత్యేకశ్రద్ధతీసుకున్నారంటంలో అతిశయోక్తి లేదు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో విధులు నిర్వహించి ప్రభుత్వ మంజూరు చేసినపనులు సకాలంలో పూర్తి చేసి మంచి ఉద్యోగిగాపేరుతెచ్చుకున్నారు .ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్( ఈ ఈ)గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఉత్తమ జిల్లా స్థాయి ఉద్యోగిగాఎంపికై నాటి మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా కలెక్టర్ల , చేతులమీదుగా రెండు పర్యాయాలు ఉత్తమ ఉద్యోగి అవార్డు ను తానేశ్వర్అందుకున్నారు.ప్రభుత్వ ఉద్యోగిగా తొలిసారిగా 1992 సంవత్సరంలో అదిలాబాద్ జిల్లా పెద్దపల్లి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ( ఐబి) విధుల్లో జాయిన్ అయి, 1995లో ఆర్ అండ్ బి శాఖలో ఏఈ గా నిర్మల్, మంచిర్యాల, ఖమ్మం, కొత్తగూడెం ,వరంగల్ నేషనల్ హైవేలో 2010 వరకు చేశారు. 2010 సంవత్సరంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(డి ఈ ఈ) గాపదోన్నతి పొంది 2012 వరకు భద్రాచలంలో విధులు నిర్వహించారు.,2012 లో సత్తుపల్లి కి బదలీపై వచ్చి 2018 వరకు పనిచేశారు. 2020లో మహబూబాబాద్ జిల్లాకు ఈఈగా పదోన్నతిపై వెళ్లి అక్కడ 2024వరకు పనిచేసి, అక్కడ నుంచిజూలై2024 లో సత్తుపల్లి పట్టణానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ ఈ) గా గుడి పుడి తానేశ్వర్ వచ్చి విధులు నిర్వహిస్తూ ఉన్నారు. రోడ్లు భవనాల శాఖలో ఏఈ నుంచి ఈ జిల్లాస్థాయి పోస్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ ఈ) వరకు తన ఉద్యోగ సమయంలో సుదీర్ఘకాలంమచ్చలేకుండ కిందిస్థాయిఉద్యోగుల నుంచిఉన్నతస్థాయి ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల వారితో మంచి అధికారిగా పేరు తెచ్చుకున్న తానేశ్వర్ రోడ్లు భవనాలు శాఖలో 33 సంవత్సరాలు సేవలు చేసి మంగళవారం పదవివిరమణపొందుతున్నారు. విధులు నుంచి విరామం తీసుకుంటున్న తానేశ్వర్ ( ఈ ఈ ) కిరోడ్లు భవనాల శాఖ కు చెందిన అధికారులు, అనధికారులు, సత్తుపల్లిలో మంగళవారం అభినందన సభ ఏర్పాటు చేస్తున్నారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 30, ప్రభాత వార్త**

ఓపెన్ స్కూల్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 27 వరకు జరిగే తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్.ఎస్.సి., ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఖమ్మం జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో 8 పరీక్షా కేంద్రాలలో 1594 మంది అభ్యర్థులకు ఓపెన్ 10వ తరగతి పరీక్షలు, 1755 మంది అభ్యర్థులకు ఓపెన్ ఇంటర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్. సెక్షన్ పెట్టాలని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని అన్నారు. ప్రశ్నాపత్రాల తరలింపుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, టాస్ జిల్లా కో ఆర్డినేటర్ కే మంగపతి రావు, సూపరింటెండెంట్ చావా శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, పోలీస్, ఎన్పిడిసిఎల్, పాల్గొన్నారు.

# పర్ణశాలలో వైభవంగా తెప్పోత్సవం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త**

శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం సోమవారం సమీప గోదావరి నదిలో వైభవంగా నిర్వహిం చారు తిరువీధి సేవ అనంతరం చోరోత్సవం (దొంగలదోపు ఉత్సవం) వచ్చేస్తుందిరా వైభవంగా నిర్వహించారు ముందుగా భక్తులకు ఉత్సవం యొక్క విశిష్టత ను అర్చకస్వాములు వివరించి ఉత్సవమును ప్రారంభించారు అదేవిధంగా నిత్య హోమం నిత్య పూర్ణాహుతి బలిహరణ కార్త్రక్రమాలు యధావిధిగా సాంప్రదాయానుసారంగా నిర్వహించారు అనేక మంది భక్తులు స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలను తిలకించేందుకు పర్ణశాలకు తరలివచ్చారు ఈ కార్యక్రమం నిర్వాణలో ఆల య ఇన్చార్జి వాసు ముఖ్యఅర్చకులు కారం పూడి కిరణకు మారాచార్యులు వెంకటా చార్యులు భరద్వాజ చార్యులు రాజగోపాలాచార్యులు నరసింహచార్యులు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనదారులు ప్రాణ రక్షణ కోసం ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి

**అవగాహన కార్యక్రమంలో కామేపల్లి ఎస్సై పి.శ్రీకాంత్**

*కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:*

ద్విచక్ర వాహనదారులు ప్రాణ రక్షణ కోసం ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని కామే పల్లి ఎస్సై పి.శ్రీకాంత్ కోరారు.తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా సురక్షి తమైన ప్రయాణాలను ప్రోత్స హించేందుకు కామేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో కొత్తలింగాల క్రాస్ రోడ్డు లో వాహనదారు లకు హెల్మెట్,ట్రాఫిక్ నిబంధనలపై సోమ వారం అవగాహన కల్పించారు.రోడ్డు ప్ర మాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో "హెల్మెట్ ఆన్.. లైఫ్ ఆన్" వంటి నినాదాలతో ట్రా ఫిక్ నిబంధనలపై అవగాహన పెంచు తూ ప్రమాదాల సమయంలో తలకు గా యాలు కాకుండా హెల్మెట్ ఎలా రక్షి స్తుందో తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించి అవగా హన కల్పించి చైతన్య పరిచారు.ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది,ద్విచక్ర వాహన దారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా కేంద్రాలపై ఎక్సైజ్ పోలీసుల మెరుపు దాడి

*కూసుమంచి, మార్చి30 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామంలో ఓ మూడు కుటుంబాలకు చెందిన వ్యక్తులు, గత కొంతకాలంగా నాటు సారా తయారు



చేసి విక్రయాలు చేస్తుండగా, విశ్వాసనీయ సమాచారం మేరకు సోమవారం నేలకొండపల్లి ఎక్సైజ్ ఎస్సై ఆధ్వర్యంలో మెరుపు దాడి చేపట్టారు. ఇందులో నాటు సారా విక్రయిస్తున్న ఓ మహిళ దొరకగా, ఇద్దరు మహిళలు పారిపోయినట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా మండలంలో ఇప్పటికే అనేక సార్లు నాటుసారా దొరకడం, బెల్లం దొరకడం పరిపాటిగా మారింది. అధికారులు అనునిత్యం నిఘా ఉంచి విరివిగా దాడులు చేపడితేనే నాటుసారాను కట్టడి చేయవచ్చని మండలప్రజలు కోరుతున్నారు.




## కారు ఢీకొని వ్యక్తి మృతి

*దమ్మపేట రూరల్ మార్చి 30 ప్రభాతవార్త :*

కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని



ముష్టిబండ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. ముష్టిబండ గ్రామానికి చెందిన గద్దల నాగబాబు (39) సోమవారం ఉదయం 6:30 గంటల సమయంలో కాలకృత్యాలు నిమిత్తం గ్రామ శివారుకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా అశ్వరావుపేట వైపు నుండి సత్తుపల్లి వైపు వెళ్తున్న కారు అతివేగంతో నాగబాబు అనే వ్యక్తిని ఢీ కొట్టడంతో ఢీ కొట్టిన ప్రదేశంలోనే మృతి చెందడం జరిగిందని పోలీసులు తెలిపారు. భార్య గద్దల నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## పురుగుమందు తాగి వ్యక్తి మృతి

*దమ్మపేట రూరల్ మార్చి 30 ప్రభాత వార్త :*

పురుగులమందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.దమ్మపేట గ్రామానికి చెందిన పసుమర్తి వీర వెంకటేశ్వరరావు మార్చి 3వ తేదీన ఇంట్లో భార్యాభర్తల వివాదంతో క్షణకావేశంలో పురుగుల మందు తాగాడని చికిత్స కొరకు హైదరాబాదులో సింధు హాస్పిటల్ జాయిన్ చేయడం జరిగిందన్నారు. చికిత్స పొందుతూ హైదరాబాద్ సింధు హాస్పిటల్ లో ఈనెల 29వ తేదీ రాత్రి మృతి చెందడం జరిగిందన్నారు. భార్య పసుమర్తి సుభద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మంత్రి మాటలు బేఖాతరు... విధులకు గైర్హాజరు...

**తిరుమలాయపాలెం ఆసుపత్రిలో పేదలకు అందని ప్రభుత్వ ప్రకృతి వైద్యం!**

**నిరాశతో వెనుదిరుగుతున్న వైద్యం కోసం వచ్చిన పేద ప్రజలు...**

*తిరుమలాయపాలెం, మార్చి 30(ప్రభాత వార్త)*

ప్రభుత్వం ప్రకృతి వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంటే, క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం దానికి గొడ్డలిపెట్టుగా మారుతోంది. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రకృతి వైద్యశాల మెడికల్ ఆఫీసర్ విధులకు సరిగా హాజరుకాకపోవడంతో రోగులు




తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇష్టానుసారంగా విధ్యలకు హాజరవుతూ ప్రత్యేక రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. గతంలో కూడా సమయపాలన లేకుండా విధులకు హాజరయ్యారు. ఇటీవల 100 పడకల ఆసుపత్రి శంకుస్థాపన సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ దావకానల్లో విధులు నిర్వహించే అధికారులు స్థానికంగా ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని చెప్పినప్పటికీ కూడా మంత్రి మాటలు ఏ మాత్రం చదివిన పెట్టకుండా విధులకు పంగనామాలు పెడుతున్నారు. దీంతో ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై పూర్తిగా నమ్మకం కోల్పోతున్నారు. గతంలో కూడా అనేకసార్లు విధులకు హాజరైనట్టు రిజిస్టర్లు సంతకాల చేస్తూ 11 గంటలకే ఇంటి బాట పట్టేవారు. వైద్యం కోసం వచ్చిన వారికి పక్క గ్రామంలోని శుభకార్యం ఉందంటూ, ఇప్పుడే వచ్చామంటూ సమాధానం



చెప్పుకొచ్చేవారు. సోమవారం ఉదయం 10:30 గంటలు దాటినా ఆమె ఆసుపత్రికి రాకపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పేద ప్రజలు నిరాశతో వెనుదిరిగారు. ప్రభుత్వ ప్రకృతి వైద్యంతో పాటు సామాజిక ఆరోగ్య కేంద్రంలోని అధికారులు కూడా సరిగా సమయపాలన పాటించడం లేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. తక్షణమే జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి స్పందించి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆటోలో గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్, రిమాండ్ కు తరలింపు.

*తిరుమలాయపాలెం, మార్చి 30(ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఒక కిలో 200 గ్రాముల ఎండు గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని రెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల



ప్రకారం మండల కేంద్రంలో ఎస్సై కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వర్తిస్తుండగా, ఖమ్మం నుండి మరిపెడ వైపు వెళ్తున్న ఒక ఆటోను ఆపి తనిఖీ చేయగా, ముగ్గురు వ్యక్తులను కిందకు దింపి ఆటో చెక్ చేయగా ప్లాస్టిక్ కవర్ చుట్టి ఉన్న ఒక ప్యాకెట్ లో గంజాయిని గుర్తించినట్లు తెలిపారు.షేక్ సోహైల్, కట్ట వినయ్,మహ్మద్ ఖాజా మోహినూద్దీన్ ముగ్గురు నిందితులది ఖమ్మం టౌన్ అని గుర్తించారు. ముగ్గురు నిందితులు ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయి తీసుకొని ఎక్కువ రేటుకు అమ్ముకొనుటకు ఖమ్మం, తిరుమలాయపాలెం,మరిపెడ మీదుగా హైదరాబాద్ వెళ్తుండగా పట్టుకున్నట్టు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుండి 1కేజీ 200 గ్రాముల ఎండు గంజాయితో పాటు ఒక ఆటో, ఒక మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్లు సీజ్ చేసి, ఆ ముగ్గురిని అరెస్ట్ చేసి, రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పోలీసులు తెలిపారు.

## ఇండియన్ జర్నలిస్ట్సు యూనియన్(ఐజెయు) జాతీయ కార్యవర్గ సభ్యులుగా సీనియర్ జర్నలిస్టు తేలప్రోలు శ్రీనివాసరావు

*వైరా టౌన్ మార్చి 30 (ప్రభాతవార్త)*

వైరాకు చెందిన సీనియర్ జర్నలిస్టు తేలప్రోలు శ్రీనివాసరావు ఇండియన్ జర్నలిస్ట్సు యూనియన్ (ఐజెయు) జాతీయ కార్యవర్గ సబ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలో 27వ తేదీ శుక్రవారం నుండి 29 ఆదివారం వరకు మూడు రోజుల పాటు ఐజెయు జాతీయ ప్లీనరీ సమావేశాలు జరిగాయి. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి జర్నలిస్టు ప్రతినిధులు ప్లీనరీకి హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్లీనరీకి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ప్లీనరీ ముగింపు సందర్భంగా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఐజెయు అధ్యక్షులుగా బల్విందర్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా డి. సోమసుందర్ ఎన్నిక కాగా జాతీయ ఉపాధ్యక్షులుగా అమర్ మోహన్ ప్రసాద్(బీహార్) వై నరేందర్ రెడ్డి( తెలంగాణా) జాతీయ కార్యదర్శులుగా నరేంద్ర భరద్వాజ్(ఉత్తర ప్రదేశ్ ), సుభాష్ ( తమిళనాడు) పి. భాస్కర్ రెడ్డి( కర్నాటక) కోశాధికారిగా బల్బీర్ సింగ్ జండు( పంజాబ్) ఎన్నికయ్యారు. జాతీయ కార్యవర్గ సభ్యులుగా వైరాకు చెందిన సీనియర్ జర్నలిస్టు , ఒక



ప్రముఖ ఛానల్ కు ఢిల్లీ బ్యూరో ఛీఫ్ గా పనిచేస్తున్న టి.శ్రీనివా సరావుతో పాటు మరో 14 మంది వివిధ రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎన్నికయ్యారు. తేలప్రోలు శ్రీనివాసరావు గతంలో పలు పత్రికలు, ఛానల్స్ లో పనిచేయడంతో పాటు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి 2014 2019 మధ్య ఓయస్ డి గానూ, మల్లు భట్టి విక్రమార్క సీఎల్ పీ లీడర్ గా వున్న సమయంలో ఆయన పీఎస్ గా కొద్దికాలం పాటు పనిచేశారు. ఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా ఎన్నికల్లో గెలిచి రెండు సార్లు కార్యవర్గ సబ్యులుగా ఎన్నికయ్యారు. ఢిల్లీ తెలుగు జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులుగా కూడా తేలప్రోలు శ్రీనివాసరావు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# ప్రైవేటు పాఠశాలల వ్యాపార దందాను ఆపాలి

## -బుక్‌షాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో

## తహసిల్దార్‌కు వినతి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ప్రైవేటు పాఠశాలలలో నిబంధనకు విరుద్ధంగా విక్రయిస్తున్న పుస్తకాల వ్యాపారంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని బుక్ స్టాల్స్ వ్యాపారస్తుల పరిస్థితిని అర్థం చేసుకోవాలని భద్రాచలం బుక్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షాప్ యజమానులు సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో హాజరై తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పాఠశాలల్లో పుస్తకాల అమ్మడం వల్ల అటు తల్లిదండ్రులు అధిక ధరలతో మరియు ఇటు పుస్తకాల వ్యాపారస్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. కనీసం గుమస్తాలకు జీతభత్యాలు ఇచ్చే స్తోమత కూడా లేకుండా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నమెంట్ జీఎస్టి లైసెన్స్‌లు మరియు అన్ని టాక్స్‌లు కడుతూ వ్యాపారం చేసుకుంటుంటే.. ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నామని తమ పరిస్థితులను అర్థం చేసుకొని తమ తమ కుటుంబాలను కాపాడాలని కోరారు.




# ఆశా వర్కర్లకు రూ.18వేలు వేతనం ఇవ్వాలి -సీఐటీయూ

**సారపాక, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఆశా వర్కర్లకు రూ.18వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్లు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మార్చి 28న హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించి వేలాది మంది ఆశా వర్కర్లను సిఐటియు నాయకులను అక్రమంగా అరెస్టు చేసిందని, ఈ అరెస్టులను ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం బూర్గంపాడు మండల కేంద్రంలో ఆశా వర్కర్లు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయమంటే అక్రమ అరెస్టులు చేయటం అన్యాయమని పేర్కొన్నారు .ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు ఎన్నికల మేనిఫెస్టోకు విరుద్ధంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నందుకు ముఖ్యమంత్రి మంత్రుల మీదనే పోలీసులు కేసులు నమోదు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఎంత నిర్బంధాన్ని ప్రయోగించిన పోరాటాన్ని కొనసాగిస్తామని సిఐటియు ఆశా వర్కర్ల యూనియన్ పేర్కొంది. ఈ రాస్తారోకోలో కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ సిఐటియు నాయకులు తార, నాగమణి, కృష్ణవేణి, పద్మ ,విజయ, శ్రీలత, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్కే అబిదా, బయ్యా రాము ,కెవిపిఎస్ రాయల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




# 5వ రోజుకు చేరిన రిలే నిరహార దీక్షలు

**సారపాక, ప్రభాతవార్త:** కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 5వ రోజు రిలే నిరాహార దీక్షలు 5వ రోజుకు చేరింది. కార్మికుల పక్షాన సంఘీపాము బాబు,కుందూరు శ్రీనివాస్ రెడ్డి, నీలకంఠం వెంకటేశ్వర్లు, అద్దనపు గోపాలరావు, షేక్ చాంద్ పాషా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు ఐటీసీ బీఆర్టీయూ అధ్యక్షులు ఐటీసీ ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ కన్వీనర్ సానికొమ్ము శంకర్ రెడ్డి దీక్షలో పాల్గొనే వారికి పూల మాల వేసి దీక్షను ప్రారంభించారు. ఐటీసీ ఎంప్లాయిస్ జేఏసీ పూర్తి మద్దతు కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీకు ఉంటుంది అని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో.కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి,బెల్లం నాగయ్య, జేఏసీ సభ్యులు సింగరపు సతీష్, కందాల వెంకట్ రెడ్డి,ఈతకోటి జాన్సన్,ముక్కపల్లి బాలాజీ పాల్గొన్నారు.




# చీమలపాడు ఇసుక సొసైటీ విషయంలో తప్పుడు ఆరోపనలు మానుకోవాలి

## – సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు పాలెం చుక్కయ్య

**చర్ల, మార్చి 30, ( ప్రభాతవార్త ):** చీమలపాడు ఇసుక సొసైటీ సమస్య పరిష్కరించాలని చీమలపాడు, రామంజపురం, రేగుంట,సుందరయ్య కాలనీ గ్రామాల ప్రజలు సిపిఐ ఎంఎల్ పార్టీని ఆశ్ర ఇచ్చిన సందర్భంలో చీమలపాడు ఇసుక మహిళా సొసైటీ మెజార్టీ సభ్యులకు న్యాయం చేయాలని పార్టీ భావించిందని కానీ కొంత మంది కావాలని మా పార్టీ డివిజన్ నాయకుడిపై అసత్య ఆరోపనలు చేస్తున్నారని ఇటువంటి ఆరోపనలు మంచివి కావని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు పాలెం చుక్కయ్య అన్నారు.ఈ మేరకు సోమవారం పత్రికలకు లేఖ విడుదల చేసారు. మా పార్టీ గిరిజనుల పట్ల గిరిజన అభివృద్ధి పట్ల ఎటువంటి భిన్నాభిప్రాయాలతో లేదని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసేటువంటి పార్టీపై మా నాయకులపై మాజీ జడ్పిటిసి మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ఇసుక సొసైటీలో బైలాకు విరుద్ధంగా ఉన్న కొయ్యూరు గ్రామస్తులు కావాలని సొసైటీని విచ్చిన్నం చేస్తున్నారని గిరిజన ఇతరులతో ఆర్థిక సంబంధాలు ఏర్పాటు చేసుకొని నాలుగు గ్రామాల ప్రజల్ని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. బైలాలో నాలుగు గ్రామాల సంబంధించిన సభ్యులే ఉండాలని చట్టం చెప్పినప్పటికీ వాటిని పరిగణలో తీసుకోకుండా వాళ్ళ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని కొయ్యూరు గ్రామస్తుల్ని చీమలపాడు సొసైటీ నుండి ఇద్దరు అధికారులు తొలగించినట్టు రిపోర్ట్ ఇచ్చినప్పటికీ వాటిని పట్టించుకోకుండా కావాలని ప్రజల్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు.చీమలపాడు సొసైటీ కాలపరిమితి అయిపోయినప్పటికీ పాత సొసైటీ సభ్యురాలు ఎవరికీ తెలియకుండా



మహాజన సభ ఏర్పాటు చేయకుండా ఇంటింటికి తిరిగి సంతకాల సేకరించే సందర్భంలో గ్రామస్తులు అడ్డుకున్నారని గుర్తు చేశారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్, డిసిఒ,ఐటిడిఏ అధికారులకి తెలియజేశామని సభ్యులు మహాజన సభ ఏర్పాటు చేసుకుంటామని అధికారులకు దరఖాస్తు పెట్టుకున్నప్పుడు మహాజన సభ ఏర్పాటు చేశారని అన్నారు. తప్పుగా వ్యవహరిస్తూ సొసైటీని చిన్నాభిన్నం చేసిన మీరు మా డివిజన్ నాయకుల పై తప్పుడు ఆరోపణ చేస్తున్నారని ఈ పద్ధతి సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాలెం నాగరాజు ఇప్ప సామ్రాజ్యం చీమలపాడు సొసైటీ అధ్యక్షురాలు సొసైటీ సభ్యులు తల్లాడ నాగలక్ష్మి ౖ కారం సప్ప వడ్డే సంధ్యారాణి ఎలగల శాంతకుమారి కాక పార్వతి వెంకటరమణ కుంక సమ్మక్క సోడి రాధా సోడి సమ్మక్క ఇర్పా చిట్టెమ్మ తాటి వరలక్ష్మి ౖ కల్లూరి సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ గ్రామపంచాయతీ లక్ష్యం

## - సర్పంచ్ మందా నాగరాజు



**బూర్గంపహాడ్ ,ప్రభాతవార్త:** స్వచ్ఛ గ్రామ పంచాయతీ ఎలక్షన్ గా పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని బూర్గంపహాడ్ సర్పంచ్ మంద నాగరాజు అన్నారు. పారిశుద్ధ్య పనుల్లో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలోని మిల్లు సెంటర్ నందు పూడికతీత పనులు గురువారం చేపట్టారు. పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు విరివిగా చేపడుతున్నామని పేర్కొన్నారు.




# విద్యార్థులు పర్యావరణంపై అవగాహనను పెంచుకోవాలి

## - క్రాంతి విద్యాలయం కరస్పాండెంట్ సోమరౌతు సమత

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో క్రాంతి విద్యాలయంలో పర్యావరణ ఆవశ్యకతను గురించి సోమవారం అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టె లలిత మాట్లాడుతూ అవని తల్లిలాంటిదని నేలను, నీటిని, గాలిని కాపాడుకుంటేనే మనకు భూమిపై మనుగడ సాధ్యమని, భావి తరాలకు మనం మంచి వాతావరణాన్ని అందించాలంటే మొక్కలను విరివిగా నాటాలని, గ్రీన్ భద్రాద్రి సంస్థ వేల మొక్కలను నాటుతూ భద్రాచలాన్ని హరితవనంగా తీర్చిదిద్దుతోందని, ఈ బాధ్యతను ప్రతి పౌరుడు స్వీకరించాలని పిలుపు నిచ్చారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సమత మాట్లాడుతూ .. జీవ,భౌతిక, రసాయనాలతో సమ్మిళితమైన ప్రకృతిని మనం కాపాడుకొంటూ కమ్ముకుంటున్న కాలుష్యాన్ని పారద్రోలాలని, పిల్లలు మొక్కలు నాటే అలవాటును అలవరచుకోవాలని అడవులను, నదులను, జీవజాలాన్ని మనం కాపాడుకునే బాధ్యత మనపై వుందని, పిల్లలు అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ప్రముఖ సంఘ సేవకులు లయన్ గాదె మాధవరెడ్డి గ్రీన్ భద్రాద్రి సేవలను కొనియాడుతూ భద్రాచలం పచ్చగా పరిఢవిల్లుతోందంటే గ్రీన్ భద్రాద్రి 14 సంవత్సరాలుగా వేల మొక్కలను నాటి సంరక్షించడం వల్లనే సాధ్యమయిందని, ప్రతి పుట్టినరోజుకూ మొక్క నాటే అలవాటును పిల్లలు అలవరచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి కో.ఆర్డినేటర్ లాయర్ తిరుమలరావు గ్రీన్ భద్రాద్రి సభ్యురాలు జెమిలి రామలక్ష్మి, స్కూలు ప్రిన్సిపాల్ హేమ శిల్ప, భవాని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ అభ్యర్థి అని వస్తున్న వార్తలను ఖండిస్తున్నాం

## -మానె రామకృష్ణ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::



భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థి పై వస్తున్న తప్పుడు వార్తలను ఖండిస్తున్నానని ఆ పార్టీ భద్రాచలం నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ మానె రామకృష్ణ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం జడ్పిటిసి అభ్యర్థిగా పార్టీ అధిష్టానం గానీ, రాష్ట్ర నాయకత్వం గానీ, జిల్లా పార్టీ గానీ, స్థానిక నాయకత్వం గానీ జడ్పిటిసి అభ్యర్థి పై ఎటువంటి చర్చ గాని ఎటువంటి నిర్ణయం గాని తీసుకోలేదని అన్నారు.ఇటువంటి వదంతులు గాని ఊహాగానాలు గాని పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు నమ్మవద్దు అని అన్నారు.

# రూ.15,960.88 లక్షలతో కార్పొరేషన్ బడ్జెట్...

**- ఆమోదించిన కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్**

**- ఆర్థిక సంవత్సరానికి రూ.14071.49 లక్షలు ఆదాయం..**

**- కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు**

**- తొలి బడ్జెట్ సమావేశం సక్సెస్..?**

**కొత్తగూడెం, మార్చి 30 ప్రభాతవార్త:**

కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు తొలి పాలకవర్గం బాధ్యతలు స్వీకరించిన తర్వాత సోమవారం కొత్తగూడెం నగర పాలక సంస్థ కార్యాలయంలో తొలి బడ్జెట్ సమావేశం మేయర్ గణేష్ అధ్యక్షతన జరిగింది. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 202627 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు 202526 ఆర్థిక సంవత్సరపు సవరించిన బడ్జెట్ అంచనాలపై ప్రత్యేక సమావేశం జరిగింది. తెలంగాణ పురపాలక సంఘముల చట్టం 2019 సెక్షన్ 107, సెక్షన్ 108 ప్రకారం పురపాలక సంఘం ఆదాయం నుండి జీతాలు పొరుగు సేవల ఉద్యోగాల జీతాలు పరిశుద్ధ నిర్వహణ కరెంట్ బిల్లు రుణ వాయిదాల చెల్లింపులు 10 శాతం నిధులను హరితహారం కేటా పనులకు కేటాయించడం జరిగిందని, ఈ సందర్భంగా మేయర్ గణేష్ వెల్లడించారు. మిగిలిన పురపాలక సంఘ నిధులను పార్కులు, వైకుంఠధామాలు అభివృద్ధి, ప్రజా మరుగుదొడ్ల, నిర్మాణము, సమీకృత సమతల అభివృద్ధి, జంతువధ శాలల నిర్మాణం, శాస్త్రీయ పద్ధతిలో డంపింగ్ యార్డులు, నిర్వహణ వివిధ వార్డులలో, అభివృద్ధి పనులకు కేటాయింపులు చేయడం జరిగిందని వివరించారు. 202425 ఆర్థిక సంవత్సర వాస్తవ ఆదాయం రూ.8400.08 లక్షలు కాగా ఖర్చు, రూ.6615.47 లక్షలు ఉందన్నారు. 202526 ఆర్థిక సంవత్సరానికి రూ.6717.29 లక్షలు, కాగా ఖర్చు రూ.8616.02 లక్షలుగా ఉంది. ఈ ఏడాది జనవరి 31వ తేదీ నాటికి వాస్తవాదాయము రూ.2586.03 లక్షలు కాగా, ఖర్చు రూ.3448.73 లక్షలు నిర్ధారించారు. 202627 సంవత్సరానికి అంచనా ఆదాయంగా రూ.14071.49 లక్షలు కాగా ఖర్చు రూ.15960.88 లక్షలుగా ఉంది. అయితే 202627 ఆర్థిక సంవత్సరానికి మిదులు ఆదాయం 68.41 లక్షలుగా ఉందని వెల్లడించారు. ఇందులో ఔట్సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న సిబ్బందికి ఈ ఆర్థిక




సంవత్సరంలో ఏడాదికి రూ.12,71,20,543 ఉందని, కార్పొరేషన్ మేయర్ డిప్యూటీ మేయర్ లకు గౌరవ వేతనం కింద ఏడాదికి రూ.65,98,800 చెప్పారు. అదేవిధంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, జెసిబి డోజర్ వర్కర్లను శానిటేషన్ పనుల కోసం వినియోగిస్తున్నామని 9 పనులకు గాను రూ.40 లక్షలు ఖర్చు అవుతుంది అని చెప్పారు. పట్టణ పరిధిలోని ప్రజల సౌకర్యం చలివేంద్రాలు ఏర్పాటు చేయడం కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ డివిజన్లలో 12 చోట్ల ఈ చలివేంద్రాలు ఏర్పాటు కోసం ఆరు లక్షలు అవుతుందని ఆమోదించారు. వేసవికాలం దృష్ట్యా పట్టణ పరిధిలో ప్రజల సౌకర్యార్థం130 డివిజన్లో, 31 60 డివిజన్లలో నూతన పవర్ బోర్వెల్స్ వేసేందుకు పంపుచేందుకు కౌన్సిల్ అనుమతి కోరుతూ 15వ కమిషన్ గ్రాండ్ ల నుండి ఖర్చు చేసేందుకు 50 లక్షల చొప్పున కోటి రూపాయలను ఆమోదించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ లలిత కుమారి, 58 మంది కార్పొరేటర్లు మున్సిపల్ కమిషనర్ సుజాత మున్సిపల్ డి ఈ మున్సిపల్ మేనేజర్ టి పి ఓ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



## బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ చిరు ఆర్థిక సాయం

**- డయాలిసిస్ పేషెంట్‌ని ఆదుకోండి**

**- బిఎల్ఎఫ్ ఉపాధ్యక్షుడు: కణితి రాజు**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని గౌరారం గ్రామ పంచాయతీ పరిధిలోని లింగాపురం గ్రామంలో గల మడకంలక్ష్మీ మ్మ అనే మహిళ గత కొంత కాలంగా కిడ్ని సంబంధిత వ్యాధితో బాధపడుతున్నది వారానికి 3 రోజులు డయాలిసిస్ చేయించుకోకపోతే ప్రాణం దక్కదు వైద్య ఖర్చులు రవాణ ఖర్చులు భారంగా మారాయి ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ నిర్వాహకులు చూసి స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం వారి బిఎల్ఎఫ్ సభ్యులందరి తరపున చిరు ఆర్థిక సాయంగా



2000/రూ సోమవారం నా కుటుంబానికి అందించారు ఉపాధ్యక్షుడు కణితి రాజు మాట్లాడుతూ ఇటువంటి అభాగ్యులకు తోచినంత సహాయం చేసి అండగా నిలబడాలని దాతలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ సున్నం రమేష్ సభ్యులు శ్యామల సూర్యనారాయణ వీరాస్వామి పర్సిక రవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ సర్వే సక్రమంగా నిర్వహించండి

**- జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైని**

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 30, ప్రభాతవార్త:**



ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ మిడ్ లైన్ సర్వే సోమవారం ప్రారంభమైంది. మోమినల్ పాఠశాలలో చేపట్టిన సర్వే కార్యక్రమాన్ని డిఇఓ చైతన్య జైని, జిల్లా ఆకాడమిక్ మానీటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, పర్యవేక్షించారు. నాణ్యమైన, వాస్తవ రిజల్ట్ రావడం కోసం సర్వేను చాలా జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. భారత దేశ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం 2020 లో భాగంగా న్యూఢిల్లీలో ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ మీద మిడ్ లైన్ సర్వే ను చేపట్టారని, ఈ ఫౌండేషనల్ అధ్యయనం మొదటి విడత 2022 విద్యా సంవత్సరంలో నిర్వహించబడిందనిరెండవ విడతలో తెలంగాణలోని



మొత్తం 33 జిల్లాలలోని పాఠశాలల్లో ఎంపిక చేసిన పాఠశాలలలో, 3వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించబడుతుందని వివరించారు. విద్యా నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పౌర హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- తాసిల్దార్ రవికుమార్**

**ముదిగొండ ప్రభాతవార్త :** ముదిగొండ మండలం వెంకటాపురంలో నిర్వహించిన పౌర హక్కుల అవగాహన కార్యక్రమంలో తాసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండటం అత్యంత అవసరమని అన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీల రక్షణ, కుల వివక్ష నిర్మూలనలో సమాజం మొత్తం భాగస్వామ్యం కావాలని ఆయన అన్నారు.పౌరుల హక్కులకు భంగం కలిగించడం, కుల వివక్ష చూపించడం, అంటరానితనం పాటించడం వంటి చర్యలు చట్టరీత్యా నేరాలని, ఇటువంటి ఘటనలపై ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితులకు న్యాయం అందించేందుకు, సమానత్వం నెలకొల్పేందుకు ఈ అవగాహన కార్యక్రమాలు కీలకమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందుల బాలచందర్, ఆర్ఐలు కళ్యాణి, జానీ మియా, గ్రామ కార్యదర్శి స్రవంతి, జీపీఓ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## శుద్ధ ఓటర్ల జాబితాపై శిక్షణ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదేశాల ప్రకారం దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో శుద్ధ ఓటర్ల జాబితా (ఎస్ ఐ ఆర్) పై సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఉన్న రైతు వేదిక వద్ద ఎస్ ఐ ఆర్ పై సభ్యులకు శిక్షణ ఇచ్చారు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు గైడ్లైన్స్ ప్రకారం ఎస్పై ఆర్ ప్రక్రియ నిర్వహించాలని శిక్షణలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఎల్ ఎం టి పలువురు సూపర్వైజర్లు బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వే రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలి

**– జన గణన విధుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న ఉపాధ్యాయులను మినహాయించాలి: టీఎస్ యుటిఎఫ్**

**బోనకల్, ప్రభాతవార్త:** సమగ్ర కుటుంబ సర్వే విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు చెల్లించవలసిన రెమ్యూనరేషన్ను వెంటనే చెల్లించాలని, అనారోగ్యంతో బాధపడుతున్న ఉపాధ్యాయులను జనగణన విధుల నుండి మినహాయింపు నివ్వాలని టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నాడు మండల విద్యాశాఖ అధికారి దామాల. పుల్లయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ గతంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు రావలసిన రెమ్యునరేషన్ ఇప్పటివరకు చెల్లించకపోవడం సరికాదని వెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న మరియు హ్యాండీక్యాప్ ఉపాధ్యాయులను విధుల నుండి మినహాయించాలని మండల విద్యాశాఖ అధికారి ని కోరారు, వేసవికాలం దృష్ట ఎన్యుమిరేటర్స్ కు ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల కోశాధికారి పి. నరసింహారావు, మండల కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు, సత్యానందం, సరస్వతి, పి ఎల్ టి ఏ మంగతయారు, మండల ఉపాధ్యక్షులు, జిల్లా నాయకులు సదా బాబు పి గోపాల్ రావు, మండల ఉపాధ్యక్షురాలు బి సౌభాగ్యలక్ష్మి మ్మ, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ జల్లా. కోటయ్య, ఎం నారాయణ, బి .నిర్మల, వి రామారావు, యు. గంగాభవాని, అల్వాల నాగేందర్, కే. సురేష్, సీనియర్ నాయకులు నాగ మహేష్ కె .లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



## వెన్నెల నగర్‌లో నీటి కరెంటు సమస్య పరిష్కరించాలి

**కొత్తగూడెం, మార్చి 30 ప్రభాతవార్త:**

కొత్తగూడెం కార్పొరేషన్ తొలి సమావేశం కు వెన్నెల నగర్ నీటి కరెంటు సమస్యలతో నూతన కార్పోరేటర్ అందర్నీ స్వాగతం పలకడం జరిగిందని సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్ అన్నారు. నేడు స్థల లబ్ధిదారులతో కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... స్థలాలు అప్పగించి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకవర్గం ఆ ప్రాంత సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెల్లిందని ఆయన విమర్శించారు. గత ఐదేళ్ల కాలయాపన తప్ప కనీస సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపలేదని అనేకసార్లు ఆందోళన కార్యక్రమాలు విజ్ఞప్తులు చేసినప్పటికీ పెడచెవున పెట్టాయని ఆయన పేర్కొన్నారు. గత మూడు నెలల క్రితం మూడు బోర్లు వేసి కరెంటు కలెక్షన్ ఇవ్వకుండా నిరుపయోగంగా వదిలేశారని ఆయన తెలిపారు. నూతన పాలకవర్గం వెన్నెల నగర్కు ప్రత్యేక నిధులు కేటాయించాలని అవసరమైతే ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధుల



కోసం తీర్మానం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం మేయర్ మూడ్ గణేష్ కు సమర్పించి తక్షణమే వెన్నెల నగర్ పర్యటించాలని అక్కడి సమస్యలు ప్రత్యక్షంగా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. మేయర్ గణేష్ మాట్లాడుతూ... సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నీటి కరెంటు సమస్యకు ఎంత నిధులు అవుతాయో అధికారులకు అడిగి తెలుసుకుంటామని ఎక్కువ మొత్తంలో మున్సిపాలిటీ నుండి కేటాయించలేమని స్థానిక ప్రజాప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.




## ప్రభుత్వ ఐటిఐలో స్వల్పకాలిక ఆధునిక కోర్సులు ప్రారంభం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 30 ప్రభాతవార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కొత్తగూడెం ప్రభుత్వ ఐటిఐ లోని ఏటీసీలో రెండు వారాల షార్ట్ టర్మ్ కోర్సులు ప్రారంభమయ్యాయి. ఈ కోర్సుల ప్రారంభోత్సవానికి సింగరేణి ఏరియా జిఎం శాలెం రాజు జి ఎం కోటిరెడ్డి 4 ఇంక్లైన్ పంచాయతీ సర్పంచ్ అజ్మీర సింధు, పంచాయతీ కార్యదర్శి నర్మదా, నవ ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ మేనేజర్ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటిఐ ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ.. స్వల్పకాలిక శిక్షణ కోర్సులు నిరుద్యోగ యువతకు పాఠశాల విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని అన్నారు ఈ కోర్సులలో జూనియర్ రోబోట్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామర్, బేసిక్ కోర్స్ ఆన్ ఎలక్ట్రిక్ వెహికల్, బేసిక్ కోర్స్ ఇన్ సిఎంసి లేత్ మెషిన్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్, బేసిక్ కోర్స్ ఇన్ సిఎంసి మిల్లింగ్, జూనియర్ ప్రోడక్ట్ డిజైనర్ యూజింగ్ క్యాడ్, అవేర్నెస్ కోర్సెస్ ఆన్ ప్రాసెసింగ్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ తదితర పోస్టుల్లో ఖాళీలు ఉన్నాయని ఈనెల 9 నుండి జూన్ 13వ తేదీ వరకు శిక్షణ ఉంటుందని చెప్పారు. ఈ శిక్షణ కోర్సులకు ఐటిఐ ఇంటర్ పాలిటెక్నిక్ డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులని వయోపరిమితి లేదని ప్లేస్మెంట్ అవకాశాలు కూడా ఉన్నాయని చెప్పారు. మరిన్ని వివరాలకు కొత్తగూడెం ప్రభుత్వ ఐటిఐ లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆఫీసు సూపర్ ఇంటెలిజెంట్ విజయలక్ష్మి ్మ, శిక్షణ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలను తొలగించండి పర్యావరణాన్ని కాపాడండి..

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

**కొత్తగూడెం, మార్చి 30 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో గత కొంతకాలంగా అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలను తొలగించాలని జై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ గ్రీవెన్స్ డే ని పురస్కరించుకుని సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్ కు ఫిర్యాదు చేశారు. ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ... జిల్లా కేంద్రంతో పాటు జాతీయ ప్రధాన రహదారుల సెంటర్ పోల్స్ కు అడ్డగోలుగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ప్రమాదాలకు కారణం అవుతున్న ఫ్లెక్సీ షాపుల యజమానులపై చర్యలు తీసుకోవాలని, విచ్చలవిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం మూలంగా పర్యావరణానికి హాని కలిగించే విధంగా వారి చర్యలు ఉన్నాయన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ తో పాటు జిల్లాలోని వివిధ మండలాలలో ఏ విధమైన అనుమతులు లేకుండా పెద్ద పెద్ద హోర్డింగులను ఏర్పాటు చేసినా సంబంధిత మున్సిపల్, పంచాయితీ సిబ్బంది చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ ఏ విధమైన అనుమతులు



లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న సదరు ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులపై చర్యలు తీసుకుని ప్రకృతిని కాపాడాలని కోరారు. గతంలో ఇక్కడ కలెక్టర్ గా విధులు నిర్వహించిన అనుదీప్ జిల్లా అంతటా ఫ్లెక్సీ హోర్డింగ్ లను తొలగించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తక్షణమే స్పందించి కొత్తగూడెం కార్పొరేషన్, జిల్లాలోని వివిధ మండలాలలో పర్యావరణానికి హాని కలిగించే విధంగా ప్లాస్టిక్ తో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకొని అనుమతులకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన హోర్డింగులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, కొండా విజయభాస్కర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కార్పొరేషన్ తొలి బడ్జెట్ సమావేశం

**– అభివృద్ధిపై కార్పొరేటర్ మధుచంద్ సూచనలు.**

**పాల్వంచ టౌన్,మర్చి 30(ప్రభాతవార్త):** కొత్తగూడెం నగరపాలక సంస్థ కార్పొరేషన్‌గా ఏర్పడిన అనంతరం నిర్వహించిన తొలి బడ్జెట్ సమావేశంలో 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ పాల్గొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌పై పలు కీలక అంశాలపై ఆయన తన సలహాలు,సూచనలు వెల్లడించారు. ముఖ్యంగా మిషన్ భగీరథ పైప్‌లైన్‌లలో జరుగుతున్న లీకేజీలను తక్షణమే నివారించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పట్టణంలోని రోడ్లపై చిన్నపాటి మరమ్మతులు వెంటనే చేపట్టాలని,ప్రమాదాలకు కారణమవుతున్న జంక్షన్ల వద్ద కాలువలపై స్లాబులు ఏర్పాటు చేయాలని కోరారు. నటరాజ్ సెంటర్‌లో మున్సిపాలిటీకి చెందిన సుమారు 7 ఎకరాల స్థలంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్క్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. పట్టణ ప్రజలకు విశ్రాంతి,వినోదం కలిగించేలా ఆ పార్క్‌ను అభివృద్ధి చేయాలని అభిప్రాయపడ్డారు. ఇక పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచడంపై ప్రత్యేకంగా దృష్టి సారించిన మధుచంద్,పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచి ప్రతి ప్రాంతంలో రోజు విడిచి రోజు శుభ్రత పనులు జరిగేలా అవసరమైన నిధులు కేటాయించాలని సూచించారు. ఇందుకోసం కొత్త నియామకాలు చేపట్టాలని కూడా ఆయన అభ్యర్థించారు. ఈ సూచనలతో నగర అభివృద్ధికి బడ్జెట్ దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కార్పొరేటర్లు ప్రజాసమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి చేయాలి...

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**కొత్తగూడెం టౌన్, మార్చి 30 ప్రభాతవార్త:**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు వారి వారి డివిజన్లలో ప్రజాసమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి చేయాలనీ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం ఏర్పాటు తర్వాత జరుగుతున్న సమావేశంతో పాటు 2026 2027 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సమావేశాలను సోమవారం అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలోని రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన



27 మంది కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించి, అనంతరం కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... నిత్యం డివిజన్ ప్రజల మధ్యలో వుంటూ, వారికి తలలో నాలుకలాగా పని చేయాలన్నారు. డివిజన్ల అభివృద్ధికై కృషి చేయాలనీ కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉకంటి గోపాలరావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, రైల్వే బోర్డు మెంబెర్ శ్రీనివాసరెడ్డి, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.140 కోట్లతో అంచనాలు.. అంకెల గారడీ బడ్జెట్..

**- నగర వాసులకు ప్రయోజనం శూన్యం.....**

**- పారిశుధ్య కార్మికుల వేతనాల్లో వ్యత్యాసం దేనికి..!?**

**- బడ్జెట్ ప్రవేశ పెట్టిన తీరు నిబంధనలకు విరుద్ధం...**

**- కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**



**కొత్తగూడెం, మార్చి 30 ప్రభాతవార్త:**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ రూ.140 కోట్ల అంచనాతో ప్రవేశపెట్టిన 202627 వార్షిక బడ్జెట్ అంకెల గారడీతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని, నగర వాసులకు ఒరిగేదేమీ లేదని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ్మ తీవ్రంగా విమర్శించారు. సోమవారం మేయర్ గణేష్ అధ్యక్షతన కార్పొరేషన్ కార్యాలయంలో తొలిసారి నిర్వహించిన బడ్జెట్ సమావేశంపై ఆమె ధ్వజమెత్తారు. కాగితాలకే పరిమితమైన ఈ బడ్జెట్ కార్యరూపం దాల్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నగర అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 107 కోట్ల నిధులు వస్తాయని అంచనా వేస్తూ, 140 కోట్లతో బడ్జెట్ రూపొందించడం ప్రజలను తప్పుదోవ పట్టించే చర్య అని విమర్శించారు. ఈ నిధులు ఎలా సమకూరుతాయో స్పష్టత లేకపోవడం బడ్జెట్‌లో పెద్ద లోపమని పేర్కొన్నారు. కార్పొరేషన్‌లో ఆదాయం కేవలం రూ.33కోట్లు ఉందని, ఆదాయం పెంచే విధంగా ప్రణాళిక లేకుండా ప్రభుత్వ నిధులపై అంచనాలతో గారడి చేయడం సరికాదని, మున్సిపల్ ఆదాయ వనరుల్లో కీలకమైన ఆస్తిపన్ను బకాయిలను కనీసం 70 శాతం వసూలు చేసి ఖజానాలో జమ చేస్తేనే గ్రాంట్లు అందే అవకాశం ఉందని గుర్తు చేశారు. అయితే ఈ అంశంలో నిరక్ష్యం కారణంగా నగరానికి రావాల్సిన నిధులు కూడా అందకపోతున్నాయని అన్నారు. అలాగే ఎన్నికల్లో కార్పొరేటర్లు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదానికి సరైన నిధుల కేటాయింపులు లేవని, కోతులు, కుక్కల సమస్యల పరిష్కారానికి సరైన ప్రణాళిక లేదని, కనీసం ఈ ప్రధాన సమస్యపై సమావేశంలో అంశాన్ని కూడా చేర్చలేదని విమర్శించారు. అలాగే సమావేశంలో ప్రవేశపెట్టిన 16, 17, 18, 19 అంశాలు ఎవరికి ప్రయోజనం కోసమని ప్రశ్నించారు. మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనల ప్రకారం వరుసగా మూడు వర్కింగ్ రోజుల్లో మాత్రమే బడ్జెట్ సమావేశం నిర్వహించాలని, కానీ ఒక రోజు ఆదివారం కాగా, సోమవారం వర్కింగ్ డే, మంగళవారం మహవీర్ జయంతి సందర్భంగా ఆప్షనల్ హాలిడే ఉండగా, సమావేశం ఎలా నిర్వహిస్తారని, ఇది ఖచ్చితంగా నిబంధనలకు విరుద్ధమన్నారు. హడావుడిగా బడ్జెట్ సమావేశం పెట్టడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈ బడ్జెట్‌లో "సమాన పనికి సమాన వేతనం" అమలు చేస్తే, పాలక ప్రభుత్వాల నుంచి సరైన మద్దతు లేకపోతే ఆర్థిక భారాన్ని తట్టుకోవడం కష్టమని పేర్కొన్నారు. మొత్తంగా ఈ బడ్జెట్ నగర వాసుల ఆశలను నెరవేర్చే విధంగా లేకపోవడం బాధాకరమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పారదర్శకంగా నిధుల వినియోగం జరగాలని కాపు సీతాలక్ష్మి ్మ డిమాండ్ చేశారు.

## మున్సిపల్ కార్మికులకు దుస్తులను పంపిణీ చేసిన మల్లు నందిని



మధిర మార్చి 30 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని సోమవారం క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలను బహుకరించారు. పట్టణ పరిశుభ్రత, అభివృద్ధిలో మున్సిపల్ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారు అహర్నిశలు శ్రమించి ప్రజలకు సేవ చేస్తున్నారని ఈ సందర్భంగా నందిని విక్రమార్క కొనియాడారు. వారి సేవలకు గుర్తింపుగా, కృతజ్ఞతగా ఈ చిన్న కానుక అందజేస్తున్నామని ఆమె తెలిపారు.అంతేకాకుండా, రాబోయే ఐదో తేదీన ఖమ్మం పట్టణంలో తమ కుమారుని వివాహ రిసెప్షన్ అంగరంగ వైభవంగా జరగనుందని, మధిర పట్టణం, మండలం, నియోజకవర్గ ప్రజలందరూ కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆమె సాదరంగా ఆహ్వానించారు. నూతన వస్త్రాలు అందుకున్న కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. తమను గుర్తించి, గౌరవించినందుకు మల్లు నందిని విక్రమార్కకు, భట్టి విక్రమార్క కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మార్కెట్ ఆదాయ పెంపుకు కృషి

**- మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ వార్షిక సమావేశంలో చైర్మన్ బండారు నరసింహారావు**



మధిర మార్చి 30 ప్రభాతవార్త:

మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా టైపింగ్ దానికి మరిన్ని సౌకర్యాల కల్పనతో పాటు ఆర్థిక వనరులను సమకూర్చుకునే దిశగా కృషి చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు సోమవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో తన చాంబర్లో ఏర్పాటు చేసిన సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటీని పూర్తిస్థాయి మార్కెట్ గా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో అనుమతి లభించింది అన్నారు అలాగే మార్కెట్ ఆదాయాన్ని పెంచుకునేందుకు రైతు సంబంధ ఉత్పత్తుల విక్రయ మార్కెట్ సముదాయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. మార్క్ఫెడ్ ద్వారా రబ్బీలో రైతులు పండించిన మొక్కజొన్న పంటను మద్దతు జరువు కొనుగోలు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు బండారు వెల్లడించారు.ఈ సమావేశంలో సెక్రటరీ కె చంద్రశేఖర రావు, సూపర్వైజర్ డి దినేష్ కుమార్,వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్లు వేమిరెడ్డి అనురాధ, గుడేటి బాబురావు, తూములూరి రాజా,వంగల రామారావు,వేల్పుల చెంచయ్య,యన్నం పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ ఆశ వర్కర్ల రాస్తారోకో



మధిర మార్చి 30 ప్రభాతవార్త :

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సిఐటియు అనుబంధ ఆశ వర్కర్లు సోమవారం పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి వరకు ర్యాలీగా వచ్చిన ఆశా వర్కర్లు రాష్ట్ర నిర్వహించారు దీంతో మధిర విజయవాడ ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు కొద్దిసేపు నిలిచిపోయాయి. సందర్భంగా ఆశ వర్కర్ల నాయకులు సిఐటియు రాష్ట్ర నాయకులు శీలం నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమైందన్నారు తమ కు ఉద్యోగ భద్రతను కల్పించాలని కనీస వేతన అమలు చేయాలని పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లు చేపట్టిన కార్యక్రమాన్ని ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులతో నిలువరించడాన్నీ తీవ్రంగా ఖండించిన నాయకులు ప్రభుత్వం ఇప్పటికైనా ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల రాస్తారోకోతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడడంతో పట్టణ పోలీసులు ఎస్సై నవిత ఆధ్వర్యంలో సిబ్బంది రాష్ట్ర రోడ్డు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

## గంజి నారాయణకు ఘన నివాళులు



**మధిర మార్చి 30 ప్రభాతవార్త:** సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గంజి నారాయణ తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు కొనియాడుతూ ఆయనకు నాయకులు ప్రజాప్రతినిధులు ఘన నివాళులర్పించారు. మధిర పట్టణానికి చెందిన గంజి నారాయణ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తన99 ఏళ్ల జీవితపు తుది శ్వాస వరకు పార్టీలోనే కొనసాగుతూ పార్టీ విస్తృతికి కార్యకర్తల కోసం శ్రమించారని ఆ పార్టీ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పేర్కొన్నారు. ఆయన దశదినకర్మ సోమవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు మన అభిమానులు బంధువులు పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఎఫ్ఎల్ఎస్ 2026 సర్వేతో విద్యార్థుల ప్రతిభకు పరీక్ష

**- సాయి మెరిట్ హై స్కూల్లో మూడో తరగతి విద్యార్థితో ప్రారంభం**



**ముదిగొండ, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలను అంచనా వేయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎస్) 2026 సర్వే ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలోని సాయి మెరిట్ హై స్కూల్లో సోమవారం మూడవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు.జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి. ప్రభాకర్ రెడ్డి, మండల విద్యాధికారి (ఎంఈఓ) రమణయ్య, పాఠశాల కరస్పాండెంట్ కందుల శంకరయ్య ఆధ్వర్యంలో ఈ సర్వే పారదర్శకంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎంఈఓ రమణయ్య మాట్లాడుతూ, విద్యార్థులలో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానంపై ఉన్న పట్టును అంచనా వేయడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశమని తెలిపారు.మార్చి 30, 31 తేదీల్లో జరుగుతున్న ఈ సర్వేలో భాగంగా పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు 100 శాతం హాజరయ్యారు. నిబంధనల ప్రకారం 12 మంది విద్యార్థులను రాండమైజేషన్ పద్ధతిలో ఎంపిక చేసి, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు వారికి పరీక్ష నిర్వహించారు. ఒక్కో విద్యార్థికి 45 నిమిషాల నుంచి గంట వరకు సమయం కేటాయించి వారి అభ్యసన సామర్థ్యాలను సమగ్రంగా పరిశీలించారు.సర్వే సజావుగా సాగేందుకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక గదిని ఏర్పాటు చేయడంతో పాటు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పూర్తిస్థాయిలో సహకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.




## విలీన గ్రామాలతో పాటు పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**- రూ.303.83 కోట్లతో మధిర మున్సిపల్ బడ్జెట్‌కు ఆమోదం**

**- సాధారణ ఆదాయం రూ. 11. 44 కోట్లు**

**- మూలధన ఆదాయం రూ.295.65 కోట్లు**

మధిర మార్చి 30 ప్రభాతవార్త :




మధిర మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలు పట్టణ అభివృద్ధి పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక దృష్టి తో ముందుకు సాగడం జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ 202627 వార్షిక బడ్జెట్ సమావేశం మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ సామినేని సుజాత గారి అధ్యక్షతన నిర్వహించారు. సందర్భంగా తొలిసారి పూర్తిస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన పాలకవర్గం మధిర మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలైన ఇల్లందులపాడు అంబారుపేట జిలుగుమాడు మడుపల్లి గ్రామాలలో పూర్తిస్థాయి అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక దృష్టితో మధిర మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధికి రూ 294 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పాలకవర్గం తొలి సమావేశంలో ఇప్పటివరకు ఇంత పెద్ద మొత్తంలో మూలధన ఆదాయాన్ని సమకూర్చుకొని మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చొరవ చూపిన దాఖలాలు గడిచిన పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో జరగలేదని తెలిపారు. పాలకవర్గం అధికార యంత్రాంగం సమిష్టి సమన్వయ కృషితో పట్టణాన్ని మోడల్ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో రూ 128 కోట్ల అంచనా తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపడుతున్నామని, మరో 42 కోట్ల అంచనా తో అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ల నిర్మాణం కొనసాగుతున్నదని తెలిపారు. రూ 145 కోట్ల అంచనా తో ముంపు ప్రాంతాల అభివృద్ధి వైరా నది పరివాహక ప్రాంతంలో రిటైనింగ్ వాల్ నిర్మాణం ప్రత్యేక పార్కుల ఏర్పాటు కు నిధులు మంజూరు జరిగాయని ఈ బడ్జెట్లో వాటి కేటాయింపులు ప్రస్తుతించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తో పాటు వార్డుల వారీగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి 15 కోట్లు మంజూరు చేయడంతో పాటు పనులు కొనసాగుతున్నాయని వారు తెలిపారు. మున్సిపాలిటీ సాధారణ ఆదాయం రూ. 11. 44 కోట్లు కాగా, మూలధన ఆదాయం రూ.295.65 కోట్లు గా ఉన్నదన్నారు. 2026 27 ఆర్థిక సంవత్సరానికి గాను మూలధన వ్యయం రూ.295.65 కోట్లు, సాధారణ విషయం 8.19 కోట్లుగా మిగులు రూ. 3.25 కోట్లుగా నిర్ణయించి ఆమోదించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనదని కుమార్ వార్డు కౌన్సిలర్లుఈ కార్యక్రమం లో మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, గౌరవ కౌన్సిల్ సభ్యులు డి.శిరీష బి.రాజు , పి.సునీత , ఎస్.నర్సిరెడ్డి వై.కోటేశ్వరరావు వై.చారులత బి.రేవతి జి.మాధురి యం.నాగలక్ష్మి ౖ ఎస్కె.రషిదున్ ఎస్.వెంకట్ రావు ఎన్.రాజేశ్వరి వి.వెంకట నాగేశ్వరరావు యం.వినయ్ కుమార్ వై.అప్పారావు బి.విజయకుమారి డి.నాగార్జున మేనేజర్ ఉదయ్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ శివ కృష్ణ, సీనియర్ అకౌంటెంట్ రాజేష్ మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి..

## - గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, మార్చి 30 ప్రభాతవార్త:**

ప్రజావాణి లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్‌లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిరక్ష ్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.



### - ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు..

కొత్తగూడెం మేదరబస్తీకి చెందిన మహమ్మద్ అబ్దుల్ వహాబ్, అశ్వరావుపేట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 911/33లో 5 గుంటల రిజిస్టర్ భూమి తన పేరున ఉన్నప్పటికీ, ఆర్ఎస్ఆర్ సమస్య కారణంగా పట్టాదారు పాస్‌పుస్తకం అందలేదని తెలిపారు. తన పేరున పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం భూభారతి విభాగానికి ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన ఆంగోతు సంతులాల్, సర్వే నంబర్ 239/282లో వ్యవసాయ భూమి ఉన్నదని, గతంలో ఇంద్రజల ప్రభ పథకం కింద బోరు, విద్యుత్ మంజూరు అయినప్పటికీ, మోటార్ మీటర్‌కు సర్వీస్ నంబర్ ఇవ్వలేదని తెలిపారు. తన విద్యుత్ కనెక్షన్ కొనసాగించేలా సర్వీస్ నంబర్ మంజూరు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి విద్యుత్ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. అల్లపల్లి మండలం చెలగట్టు గ్రామానికి చెందిన కొమరం సారమ్మ, తన భర్త మరణంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని, పీజీ (ఎంఏ) వరకు చదువుకున్న తన కుమార్తెకు ఉపాధి కల్పించాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కు ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మేదరబస్తీ 53వ డివిజన్‌కు చెందిన శ్రీనివాస్, గత ఎనిమిదేళ్లుగా తమ ఇంటికి కిన్నెరసాని మంచినీటి సరఫరా నిలిచిపోయినప్పటికీ నీటి బిల్లులు విధిస్తున్నారని తెలిపారు. నీటి బిల్లులను రద్దు చేసి కొత్త కనెక్షన్ మంజూరు చేయాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎండార్స్ చేశారు. పినపాక, ఏడుళ్ల బయ్యారం, జానంపేట, టి. కొత్తగూడెం పరిసర ప్రాంతాలకు చెందిన ముస్లిం సోదరులు, రంజాన్, బక్రీద్ పర్వదినాలలో సామూహిక నమాజ్ నిర్వహించేందుకు తగిన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈద్గా స్థలం కేటాయించాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి పినపాక తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరంతరమైన వైద్య సేవలు అందించాలి...

## - వైద్యులు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి..

## - రేగళ్ల పిహెచ్సినీ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**లక్షీ ్మదేవిపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:**



జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వైద్యులు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం మండలంలోని రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడి వైద్య సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్యం, సౌకర్యాలపై రోగులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని లాబరేటరీలో నిర్వహిస్తున్న పరీక్షా విధానాన్ని పరిశీలించి, పరీక్షలు నాణ్యతగా నిర్వహించాలని సూచించారు. అలాగే మందుల గిడ్డంగిని తనిఖీ చేసి, అవసరమైన అన్ని



రకాల ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో రోజువారీ ఓపీకి ఎంతమంది రోగులు వస్తున్నారో తెలుసుకున్నారు. రక్త పరీక్ష కేంద్రంలో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలు, అందుబాటులో ఉన్న టీకాల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సేవల స్థితిగతులు, అవసరమైన ఔషధాల లభ్యతపై సమగ్రంగా ఆరా తీశారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతర వైద్య సేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సందర్భంగా కుక్క కాటుకు గురైన ఒక బాలుడిని కలెక్టర్ పరామర్శించి, అతనికి అందిస్తున్న చికిత్సపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యం అందించడంలో ఎలాంటి నిరక్ష ్యం చోటుచేసుకోకూడదని స్పష్టం చేశారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, ప్రజలకు సమర్థవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వైద్య సేవల మెరుగుదలకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలో మెడికల్ ఆఫీసర్ స్వప్న, టిపిఎమ్ఓ ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ జీఎంకి పదవి విరమణ సన్మానం..

**రుద్రంపూర్, మార్చి 30 ప్రభాతవార్త:**



ఈనెల 31న మంగళవారం పదవీ విరమణ పొందబోతున్న సోలార్ ఎనర్జీ విభాగం జీఎం (ఈ ఎం) బి. సీతారాం సోమవారం కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. శాలెం రాజు ఆధ్వర్యంలో సన్మానించారు. సింగరేణిలో 38 సంవత్సరాల సుదీర్ఘ సేవలో భాగంగా ఆయన సోలార్ ప్రాజెక్టుల రూపకల్పన, అమలు విస్తరణలో కీలక పాత్ర పోషించారు. సంస్థలో సోలార్ విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో ఆయన చేసిన కృషి విశేషమైనదిగా అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఏరియా జీఎం ఎం. శాలెం రాజు మాట్లాడుతూ... సీతారాం అంకితభావంతో కూడిన సేవలను కొనియాడారు. ఆయన ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏరియా జీఎం ఎం. శాలెం రాజు, ఏజీఎం (ఈ ఎం)కే. సూర్యనారాయణ రాజు, (ఎస్.ఓ. టు జీఎం) కోటి రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (వి.కే.సి.ఎం) ఎం.వి. నరసింహారావు, ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు , ఇతర అధికారులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# మెడికల్ బోర్డు నిర్వహించాలి...

## - టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో జియం ఆఫీస్ ముందు ధర్నా

**రుద్రంపూర్, మార్చి 30 ప్రభాతవార్త:**



జూలై , నవంబర్ నెలలో అర్హత కలిగి అన్ఫిట్ చేయని కార్మికులకు తిరిగి మెడికల్ బోర్డు నిర్వహించాలని, విజిలెన్స్ లో ఉన్న మారుపేరుల సమస్యను వెంటనే పరిష్కరించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ అన్నారు. టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో జియం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ కార్మిక సంఘాలు, కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, గత సంవత్సర కాలంగా మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తున్న రెండు వేలకు పైగా కార్మికులకు న్యాయం చేయాలన్నారు. సింగరేణి యాజమాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని, వీకే కోల్ మైన్ ను సింగరేణి యంత్రాలతో సింగరేణి ఉద్యోగులతో బొగ్గు వెలికి తీయాలని, కొత్తగూడెం ఏరియా లో సర్ప్లస్ లో ఉన్న ఖాళీలను పీవీకే5 అండర్ గ్రౌండ్ కార్మికుల తో పరదర్శకంగా ఎటువంటి పైరవీలు లేకుండా నింపాలని, జేవీఆర్ఓసీ లో డిప్యూటేషన్ పై చేస్తున్నా కార్మికుల అందరిని వీకే కోల్ మైన్ కు తీసుకోని రావాలని అన్నారు. సోమవారం కొత్తగూడెం ఏరియా జియం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి జియం కి మెమొరండం టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ పాల్గొని జియం కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, సెంట్రల్ కమిటీ మెంబర్ బోరింగ్ శంకర్, బురుగుల రవికుమార్, ఎంటెక్ మహేందర్, కంచర్ల శ్రీనివాస్, నెమల్ల వెంకటేశ్వర్లు, సూరజ్, జిమ్మిడి అనుదీప్, మారపాక తిరుపతి, రాజేష్, అహరోన్, పిచ్చయ్య, అమరేందర్, సత్యనారాయణ, అనుదీప్ బాల, రఫీ , ఎం. శ్రావణ్ కుమార్, కే శ్రీనివాస్ , రవి వర్మ, సుధీర్ కుమార్, సూరిబాబు,అమృత రావు, సందేశ్, హరి, దీపక్ , సుందర్లాల్, సుధాకర్, సంతోస్, తాత రావు, రాజ్ కుమార్, షణ్ముఖ్, సమీర్, షోయబ్, రాజు, ఉద్యోగస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# గణేష్ టెంపుల్ హుండీ ఆదాయం లెక్కింపు

**కొత్తగూడెం టౌన్ మార్చి 30 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ఎంజీ రోడ్డులోని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి దేవాలయం గణేష్ టెంపుల్ హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. స్వామివార్లకు అమ్మవారికి భక్తులు వేసిన ముక్కులు కానుకలు ఉన్న హుండీలను ఆలయ ఈవో రజినికుమారి, కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు బేల్ సింగ్ పర్యవేక్షణలో అర్చకులు, సిబ్బంది, గణేష్ సేవాసమితి సభ్యులు 30 మంది పాల్గొని లెక్కించారు. మొత్తం రూ.3,30,232 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.






# స్మార్ట్ కిడ్జ్‌లో ఒలంపియాడ్ విజేతలకు బహుమతుల ప్రధానం

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 30, ప్రభాతవార్త:**

స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఇంటర్నేషనల్ ఒలంపియాడ్స్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సోమవారం మెడల్స్ ప్రధానం చేశారు. ఇంటర్నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు గణితం, సైన్స్,ఇంగ్లీష్ ఒలంపియాడ్ పరీక్షలను గతంలో నిర్వహించారు. ఈ ఒలంపియాడ్స్ లో 60 మంది చిన్నారులు తమ ప్రతిభ పాఠవాలతో విజేతలుగా నిలవడంతో సోమవారం పాఠశాలలో జరిగిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో చిన్నారులకు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మెడల్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో వ్యక్తిగత శ్రద్ధతో నిరంతరం ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి పోటీలలో తమ పాఠశాల చిన్నారులు విజేతలుగా నిలిచి పాఠశాల ఖ్యాతిని ఇనుమడింపచేస్తున్నారని తెలిపారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్ విభాగాలలో అత్యున్నత ప్రతిభావంతులుగా



విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, మార్చి 30 ప్రభాతవార్త:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన పి. నాగుల్ మీరా తమ గ్రామంలో వారం రోజులుగా పిచ్చి కుక్కలు తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, ఇట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ/ ఎంపిఓ లకు రాస్తూ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం శివారు లాల్లతండ నివాసులు, గ్రామంలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతూ, అమ్మకాలు చేస్తున్నారని, ఈ భూమిని కాపాడి ప్రభుత్వ అభివృద్ధి పనులకు వినియోగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ, తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం కార్పొరేషన్ శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ 13 కు చెందిన ప్రజలు తమకు సీసీ రోడ్డుతో పాటు సైడ్ డ్రైనేజీ, మిషన్ భగీరథ పైప్ లైన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కరించాలని, రైతులు పడుతున్న ఇబ్బందులను తక్షణమే ప్రభుత్వం పరిశీలించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ధాడి లంబాడి హక్కుల సాధన సమితి కార్యదర్శి డీ. శేఖర్



నాయక్ ఖమ్మం గ్రామీణ ప్రాంతంలో మున్నేరు నది సమీపంలో ఉన్న ధాడి లంబాడ సమాజానికి చెందిన పూర్వీకుల సమాధి స్థలాన్ని రక్షి ంచుటకు ప్రతిపాదిత రిటైనింగ్ వాల్ కు అనుబంధంగా ఉన్న సర్వీస్ రోడ్డు, డ్రైనేజ్ కాలువ నమూనా డిజైన్ మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓ కు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం బుర్హాన్ పురంకు చెందిన పి. కృష్ణమూర్తి తనకు పక్షవాతం వచ్చి పది సంవత్సరాలు అవుతుందని దివ్యాంగుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నానని ఇప్పటివరకు మంజూరు కాలేదని తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీ లోనే సామాన్యులకు గౌరవం: భాగం హేమంతరావు

**- కొత్తగూడెం మేయర్‌కు ఖమ్మం సిపిఐ పార్టీ తరపున ఘన సన్మానం**

**- కమ్యూనిస్టు పార్టీ ఆదరణ మరువలేనిది**

**- కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్**

**ప్రభాతవార్త గాంధీ చౌక్ మార్చి 30:**

కమ్యూనిస్టు పార్టీలోనే సామాన్య గౌరవం ఉంటుందని మారిన రాజకీయ సామాజిక పరిస్థితులలో సామాన్యులకు సైతం ఉన్నత పదవులు కమ్యూనిస్టు పార్టీ లోనే లభిస్తాయని సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు అభిప్రాయపడ్డారు. ఎన్నికలు అంటేనే డబ్బుని ఖర్చు చేయడం, సామ, దాన దండోపాయాలకు వేదికగా మారిన ఈ రోజులలో సామాన్యమైన వ్యక్తిని మేయర్ని చేసి కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షం పక్షమేనని రుజువు చేసిందన్నారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ పక్షాన కొత్తగూడెం మేయర్ గా ఎన్నికైన మూడు గణేష్ ని సిపిఐ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తూ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని పార్టీ విస్తరణతో బలోపేతానికే కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టు పార్టీ ఎజెండా అని అందుకు అనుగుణంగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రణాళిక బద్ధ కార్యాచరణ, అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలన్నారు. సన్మాన గ్రహీత కొత్తగూడెం మేయర్ మూడు గణేష్ మాట్లాడుతూ సామాన్యమైన కార్యకర్తగా ఉన్న తనకు కమ్యూనిస్టు పార్టీ ఒక అద్భుత అవకాశాన్ని కల్పించిందని నాలాంటి సామాన్యులకు అవకాశాలు ఇచ్చి ఉన్నత స్థానాలకు చేర్చడం కమ్యూనిస్టు పార్టీ లోనే సాధ్యమన్నారు. తనకు వచ్చిన ఈ అవకాశంతో పేదల అభ్యున్నతికి ముఖ్యంగా కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధికి కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా తో కలిసి కృషి చేస్తామన్నారు. సిపిఐ జిల్లా సమితి తో పాటు, వివిధ మండల సమితిలు, ప్రజా సంఘాలు మేయర్ గణేష్ విజయంలో కీలక భూమిక పోషించిన కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి నీ  కూడా సన్మానించారు. జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు కే. నారాయణ, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మహమ్మద్ మోలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జతేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రజా సంఘాల బాధ్యులు, మండల కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం మైనార్టీ విభాగం సేవలకు ఏఐసీసీ గుర్తింపు

**- అబ్బాస్ బేగ్‌కు భద్రాద్రి జిల్లా అదనపు బాధ్యతలు**

**ఖమ్మం టౌన్,మార్చి 30,ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, మైనార్టీల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ఖమ్మం నగర మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.కె అబ్బాస్ బేగ్ అంకితభావాన్ని ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ (ఏఐసీసీ ) మైనార్టీ విభాగం గుర్తించింది. ఖమ్మం నగరంలో ఆయన చేసిన విశేష సేవలను పరిగణనలోకి తీసుకున్న పార్టీ అధిష్టానం, పొరుగున ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అదనపు పరిశీలకుడిగా నియమిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది.

**- సేవలకు దక్కిన సముచిత గౌరవం**

గత కొన్నేళ్లుగా అబ్బాస్ బేగ్ ఖమ్మం నగర వ్యాప్తంగా మైనార్టీల సమస్యలపై పోరాడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా యువతను కాంగ్రెస్ వైపు ఆకర్షించడం, సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడటంలో ఆయన చూపిన చొరవను ఏఐసీసీ మైనార్టీ విభాగం ప్రశంసించింది. ఈ క్రమంలోనే భద్రాద్రి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఆయనకు ఈ అదనపు బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రజలు అబ్బాస్ బేగ్ కి కొత్త బాధ్యతలు దక్కడం పట్ల ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. నిబద్ధత కలిగిన నాయకత్వం: అబ్బాస్ బేగ్ పనితీరు సామాన్య కార్యకర్తలకు ఎప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని నాయకులు కొనియాడారు. కేవలం మైనార్టీ విభాగమే కాకుండా, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయన నాయకత్వంలో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ జెండా మరింత రెపరెపలాడాలని ప్రజలు, అభిమానులు కోరుకుంటున్నారు. అందరినీ కలుపుకొని పోయే స్వభావం ఉన్న అబ్బాస్ బేగ్, భద్రాద్రి జిల్లాలో కూడా పార్టీకి మంచి ఊపు తీసుకువస్తారని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తనపై నమ్మకం ఉంచి భద్రాద్రి జిల్లా అదనపు బాధ్యతలు అప్పగించిన ఏఐసీసీ మైనార్టీ విభాగం పెద్దలకు, రాష్ట్ర నాయకత్వానికి అబ్బాస్ బేగ్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా,తనకు అప్పగించిన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మైనార్టీలను ఏకం చేస్తూ,కాంగ్రెస్ పార్టీ విజయానికి అహర్నిశలు శ్రమిస్తానని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి సభ్యులు మహమ్మద్ జావిద్, ఏఐసీసీ మెంబర్ చోటేబాబా, జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, గజ్జల వెంకన్న, నగర ఎన్ ఐ సి యు అధ్యక్షులు యశ్వంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ మహిముద్, సయ్యద్ ఫరీద్, ఖాదిరి, షేక్ ఇర్ఫాన్ మైనార్టీ విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు అబ్బాస్ బేగ్ నివాసానికి వెళ్లి ఘనంగా సన్మానించారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం

**పినపాక, ప్రభాతవార్త, మార్చి 30:**



జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సోమవారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని మండల ప్రత్యేక అధికారి తాతారావు,స్థానిక సర్పంచ్ అలివేలు, తహసీల్దార్ గోపాల కృష్ణ ప్రారంభించారు. శిబిరంలో మొత్తం 216 మంది రోగులు వైద్య సేవలు పొందగా, అందులో పురుషులు 75 మంది,మహిళలు 141 మంది



ఉన్నారు. మొత్తం 28 పరీక్షలు నిర్వహించారు. ఆర్థోపెడిక్ విభాగంలో 36 మంది,పిల్లల వైద్య విభాగంలో 8 మంది, కంటి వైద్య విభాగంలో 21 మంది,జనరల్ మెడిసిన్‌లో 90 మంది, ప్రసూతి గైనకాలజీ విభాగంలో 61 మంది వైద్యులు అందించిన సేవలు పొందారు. ఈ శిబిరం వలన గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరిగిందని వైద్యులు దుర్గా భవాని,వేణు తెలిపారు. కార్యక్రమంలో నిపుణులైన వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు, ఆర్బీఎస్కే బృందం, సూపర్వైజర్లు, ఎంఎల్హెచ్‌పీలు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- సమస్యలపై ఆవేదన వ్యక్తం చేస్తున్న ఆశ వర్కర్లు**

**పినపాక,ప్రభాతవార్త,మార్చి 30:**

చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్న తమకు సకాలంలో వేతనాలు అందడం లేదని మండల పరిధిలోని ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాట్లాడుతూ ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొద్దిరోజులుగా కొత్తగూడెం జిల్లా కేంద్రంగా నిరసన కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఆశవర్కర్ల పై అనవసర నిర్బంధాలు విధించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూన్నట్లు తెలుపుతూ, తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా



అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ఆశా వర్కర్లు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాముఖి

**- లాంఛనంగా ప్రారంభించిన సర్పంచ్ మర్రి సంధ్య**

**- క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి సత్వర ముగింపు**

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 30:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సర్పంచ్ లు ఎంతమంది ఉన్నా మొండి కుంట సర్పంచ్ రూటే సెపరేటు. ప్రజా ప్రతినిధిగా నూతనంగా ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొని ప్రజాదరణ తో గెలిచిన మొండి కుంట సర్పంచ్ మర్రి సంధ్య గ్రామ పంచాయతీ ని మరింత అభివృద్ధి దిశగా వడివడిగా పయనింపచేస్తున్నారు. ఈ క్రమంలోనే పరిపాలన ప్రజలకు మరింత చేరువయ్యేందుకు గ్రామ పంచాయతీ లో ప్రతి సోమవారం ఉదయం 9




గంటల నుండి 11 గంటల వరకు ప్రజాముఖి కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టారు. మార్చి 30 వ తారీఖున గ్రామ పంచాయతీ కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో గ్రామ పంచాయతీ లోని ప్రజా సమస్యల సత్వర పరిష్కార వేదిక గా ప్రతి సోమవారం ఈ ప్రజాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రజలు తమ సమస్యలు దరఖాస్తు రూపంలో ఇచ్చినట్లయితే సత్వరమే పరిష్కరించటానికి కృషిచేస్తామని, ప్రజల సమస్యలు తీర్చటమే తన ధ్యేయమని, కుల, మత, ప్రాంత ,వర్గ విభేదాలు లేకుండా గ్రామ పంచాయతీ ప్రజలందరికీ మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామ పంచాయతీ ని అభివృద్ధిలో అగ్రగామి గా నిలపటమే తన ధ్యేయమని అన్నారు. ఈ ప్రజాముఖి సందర్భంగా వారి దృష్టికి వచ్చిన సమస్యలను క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలమల్ల శివారెడ్డి, వార్డు సభ్యులురామగిరి శశిరేఖ, రావిడి శంభారెడ్డి, కొల్లు మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి సంధ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేసిన టీయుసిఐ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 30:**

కార్మిక లోకానికి అన్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టిందని ఆరోపిస్తూ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టీయుసిఐ ) ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో లేబర్ కోడ్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఏదులాపురం గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రూల్స్ ను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయవద్దని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం వలన కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. పారిశ్రామిక సంబంధాలు, వేతనాలు, సామాజిక భద్రత, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులకు సంబంధించిన నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టారని అవి కార్మికులకు నష్టం చేకూరుస్తాయని అన్నారు. అంతేగాక



కార్మికులు సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కును కోల్పోయే ప్రమాదం ఉండదని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీయుసిఐ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు రాయల సిద్దు, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి బానోతు ధన్వంతరావు, సేవ్య, ఆటో కార్మికులు బానోతు వీరభద్రం, నిమ్మటూరి అనంతయ్య, సేవాలాల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




## నల్లజెండాలతో నిరసన ఆందోళన..

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 30:**




ఇటీవల అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కారుణ్య నియామకాల పై చేసిన వ్యాఖ్యలు. నిరసిస్తూ ఏడాది కాలంగా మెడికల్ బోర్డ్ కోసం ఎదురుచూస్తున్న సుమారు 2 వేల మంది కార్మికుల సమస్య పరిష్కారం విజిలెన్స్, మారుపేర్లు తో కూడిన తదితర సమస్యల పరిష్కారం కోరుతూ టి బి జి కె యస్ దశల వారి ఉద్యమం లో భాగంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్ మెంట్ ల పై నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేపట్టిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సోమవారం మణుగూరు ఏరియా జి యం కార్యాలయం ముందు టి బి జి కె యస్ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో కార్మిక వర్గం నిరసన వ్యక్తం చేశారు. సింగరేణిలో నెలకొని ఉన్న పలు రకాల సమస్యల పరిష్కరించాలని వారంతా డిమాండ్ చేశార. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, ఇజ్రాయెల్,మస్తాన్, సుద్దాల సంపత్ కుమార్, , పి కె నాగరాజు, కమటం పరమేష్, గూగులోత్ రమేష్ నాయక్, చిరుత వెంకటేశ్వర్లు, కోన వెంకటేష్, వినయ్ కుమార్, అజ్మీరా అశోక్ కుమార్, కటారి ప్రసాద్, సర్వే నరేష్, రాజేందర్, బీరయ్య, నాగేశ్వర రావు, సర్వే సాయి, వెంకటేశ్వర్లు, సర్వే రమేష్ , మెదరీ మహేష్ పేర్ల శ్రీను, సజీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## యాజమాన్యంపై హత్యానేరం కేసు నమోదు చేయాలి

**- సిఐటియు ప్రధాన కార్యదర్శి బి.మధు**



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 30:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని పీకే ఓసి 2 లో ప్రమాదం జరిగి ఒక కాంటాక్ట్ కార్మికుడు మృతి చెందడంతో పాటు మరో ముగ్గురు కార్మికుల గాయాలు పాలయ్యారు. ఓ.సి2 లో జరిగినది ప్రమాదం కాదని దుర్గా కంపెనీ కాంట్రాక్టర్ రక్షణ చర్యలు పాటించకుండా కాంట్రాక్టు కార్మికున్ని చేసిన హత్య అని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు అన్నారు అయన సోమవారం విలేకరుల తో మాట్లాడుతూ . దుర్గా కంపెనీ యాజమాన్యంపై అత్యానారం కింద కేసు నమోదు చేసి ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తొలుత సింగరేణి మెయిన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కాంట్రాక్ట్ కార్మికుడిని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మాచారి కోశాధికారి, పద్మ, సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి భూక్యా రమేష్, మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి గుద్దలు శ్రీనివాసరావు లతో కలిసి పరామర్శించినట్లు అయన తెలిపారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

- హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు సారంగపాణి

ఇల్లందు అర్బన్,మార్చి 30, ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 1న కార్మిక సంఘాలు తలపెట్టిన బ్లాక్ డేను విజయవంతం చేయాలని ఐ ఎఫ్ టి యు అనుబంధ తెలంగాణ హమాలి మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు.సోమవారం ఇల్లందు మండల పరిధిలోని ముకుందాపురం క్యాంపు సెంటర్లో ఏర్పాటు చేసిన హమాలీల జనరల్ బాడీలో ఆయన పాల్గొని మాట్లాడారు.కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తెలంగాణలో అమలు చేయబోమని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తొండల సర్వయ్య, ఐలు ఉప్పలయ్య, కోరం నాగేష్,జె. సురేష్,సైదులు తదితరులు పాల్గొన్నారు.



## మద్యం వ్యాపార భాగస్వామిపై ఫిర్యాదు

- ప్రధాన భాగస్వామిపై బాధితుల తిరుగుబాటు
- రూ.68 లక్షల పెట్టుబడి.. లెక్క అడిగితే బెదిరింపులు
- ఇల్లందులో వైన్స్ షాపులకు తాళం వేసిన భాగస్వాములు



ఇల్లందు, మార్చి 30, ప్రభాతవార్త:
మద్యం వ్యాపారం ముసుగులో తనను నమ్మిన తోటి భాగస్వాములకు నామం పెట్టిన ఉదంతం ఇల్లందులో కలకలం రేపింది. అధిక లాభాలు వస్తాయని ఆశచూపి లక్షలాది రూపాయలు వసూలు చేసి, తీరా లాభాల లెక్క అడిగితే బెదిరింపులకు దిగుతున్నాడంటూ ప్రధాన భాగస్వామి కొండపల్లి గణేష్‌పై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 14 మంది కలిసి కొండపల్లి గణేష్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నారు. ప్రభుత్వ టెండర్లలో మద్యం దుకాణాలు దక్కించుకోవడానికి వీరంతా కలిసి రూ. 68 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టారు. "ఒక రూపాయి పెడితే రెండు రూపాయల లాభం వస్తుంది" అని గణేష్ ఇచ్చిన హామీని నమ్మి ఈ మొత్తాన్ని సమకూర్చారు. అదృష్టవశాత్తూ లక్కీ డ్రాలో వీరికి నాలుగు మద్యం దుకాణాలు దక్కాయి.

### - లెక్క అడిగితే "దిక్కున్న చోట చెప్పుకో":

దుకాణాలు ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు ఆర్థిక లావాదేవీల విషయంలో గణేష్ పారదర్శకంగా వ్యవహరించడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. పెట్టుబడులకు సంబంధించిన లెక్కలు చూపాలని కోరగా, సరైన సమాధానం చెప్పకపోగా "మీ దిక్కున్న చోట చెప్పుకోండి" అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా ఈ గొడవ ముదురుతుండటంతో, విసిగిపోయిన భాగస్వాములు సోమవారం పోలీసులను ఆశ్రయించారు.

### - దుకాణాలకు తాళం.. ఎమ్మెల్యే సోదరుడికి విన్నపం

తమకు న్యాయం జరిగే వరకు వ్యాపారం సాగనిచ్చేది లేదని భీష్మించిన బాధితులు, మద్యం దుకాణాలకు స్వయంగా తాళాలు వేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే తమ్ముడు కోరం సురేందర్‌ను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. దీనిపై స్పందించిన ఆయన, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాత బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడుతూ, తమ డబ్బు తమకు దక్కే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## జాతీయ స్థాయిలో మెరిసిన కొత్తగూడెం పాలిటెక్నిక్ క్రీడాకారులు

- కేరళలో విజయ ఢంకా మ్రోగించిన కొత్తగూడెం జట్టు
- ఆల్ ఇండియా సౌత్ జోన్ క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు



రుద్రంపూర్, మార్చి 30 ప్రభాతవార్త:
విద్యతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటుతున్న కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు జిల్లా గర్వకారణంగా నిలుస్తున్నారని కళాశాల ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కొత్తగూడెం విద్యార్థులు ప్రతిభ చాటి విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కళాశాలకు గౌరవం తీసుకొచ్చారని.ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ విజేతలుగా నిలవడం గర్వకారణమని ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 13, 14, 15 తేదీలలో కేరళ రాష్ట్రం కొల్లం లో నిర్వహించిన ఆల్ ఇండియా సౌత్ జోన్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025-26 పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొన్న కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ జట్టు పలు విభాగాల్లో మంచి ప్రతిభ కనబరిచింది. బాలుర బ్యాడ్మింటన్ విభాగంలో రిషిక్ తకూర్ (ఈఈఈ 3వ సంవత్సరం), రుత్విక్ (ఈఈఈ 3వ సంవత్సరం) జట్టు తృతీయ స్థానం సాధించి కళాశాల ప్రతిష్టను పెంచింది. బాలుర టేబుల్ టెన్నిస్ విభాగంలో రిషిక్ తకూర్, కార్తిక్, అభిరామ్ (ఈఈఈ 3వ సంవత్సరం) జట్టు నాలుగో స్థానం సాధించింది. డిస్కస్ త్రో విభాగంలో దీక్షి త్ (ఈఈఈ 2వ సంవత్సరం) పాల్గొని మంచి ప్రదర్శన కనబరిచాడు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను, అలాగే ఫిజికల్ డైరెక్టర్ కృష్ణారావును ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, అన్ని విభాగాధిపతులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఎంతో ఆనందకరమని అన్నారు. ఇలాంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో శిక్షణ తీసుకుని ఈ విజయాలను సాధించారని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పెద్ద విజయాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కల్లూరు మున్సిపాలిటీ కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించాలి.

- ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్

కల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త:
గత ఎనిమిది నెలలుగా పెండింగ్ లో ఉన్న కల్లూరు మున్సిపల్ కార్మికుల జీతాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్ చేశారు. కల్లూరు మున్సిపల్ కార్మికులతో ఆయన సమావేశమై కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఆయన అధికారులను కోరారు. ఎనిమిది నెలలుగా వేతనాలు రాకపోతే కార్మికులు తమ జీవనాన్ని ఏ విధంగా కొనసాగించాలని ఆయన ప్రశ్నించారు. వేతనాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. అప్పులు పుట్టక , వేరే పని చేసుకోలేక మనోవేదనకు గురవుతున్నారు అన్నారు. సమావేశ అనంతరం మున్సిపల్ కార్మికుల ప్రతినిధులతో కలిసి చైర్మన్ దారావత్ మోహన్ నాయక్ ను కలిసి పరిస్థితిని వివరించారు. వారం రోజుల్లో సమస్యల పరిష్కరిస్తాం....మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్మున్సిపల్ కార్మికుల 8 నెలల వేతనాలు రాలేదన్న సమస్య తమ దృష్టిలో ఉందని, ప్రస్తుతం బడ్జెట్ లేని కారణంగా వారికి జీతాలు చెల్లించలేకపోయాం అన్నారు. వాస్తవానికి తాము అధికారంలోకి రాకముందు నుంచి జీతాలు పెండింగ్ లో ఉన్నాయని. ఈ సమస్యను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారం రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మున్సిపాలిటీ కొత్తగా ఏర్పడిన కారణంగా కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు ఉంటాయని, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించుకుంటామని ఆయన తెలిపారు. కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో కార్మికుల సహకారం తప్పనిసరి అని, ఇదే సందర్భంలో వారికి వేతనాలు ఇవ్వాల్సిన బాధ్యత తమ మీదనే ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఒడల కృష్ణమూర్తి, సయ్యద్ వజీర్ మియా, జిల్లా నాయకులు చింతపల్లి శ్రీను, ప్రకాష్, మణిరాజ్,చిన్నా, యశోద తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర డిమాండ్

ప్రభాతవార్త గాంధీ చౌక్ మార్చి 30:
దేశ జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు న్యాయం చేయటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 80 ఏళ్ల సమీపిస్తున్న కూడా బీసీ కులాలు అన్ని రంగాలలో వెనుకబడి పోవడానికి రాజకీయ వ్యవస్థ మూల కారణమని విమర్శించారు. ఢిల్లీలో సోమవారం ఆయన జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యతో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై అభిప్రాయాన్ని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీలకు 56 హామీ ఇస్తూ బహిరంగ ప్రకటన చేసి అధికారం చేపట్టాక అందులో ఏ ఒక్కటి కూడా అమలు పరచలేదు అని ఆయన విమర్శించారు. తెలంగాణ జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరు కాపు, యాదవ, కుర్మా, రజక గౌడ, కులాలకు మంత్రివర్గంలో చోటు ఇవ్వకపోవడం, మరియు నామినేటెడ్ పదవిలో కూడా ప్రాధాన్యత ఇవ్వకపోవడం సూచనయమని వద్దిరాజు అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్న కాంగ్రెస్ నాయకుల వాగ్దానం నీటి మీద మోకాగానే మిగిలిపోయింది అని ఆయన వాపోయారు. బీసీల సంక్షేమానికి ప్రతి ఏటా 20 వేల కోట్ల రూపాయలు చొప్పున బడ్జెట్లో నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో బీసీల సంక్షేమం, అభివృద్ధికి జరిగిందన్నారు. బిసి రిజర్వేషన్ 42 శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ పక్షాన పార్లమెంట్లో తాను ప్రవేశపెట్టిన ప్రైవేటు బిల్లులకు సంపూర్ణ మద్దతు ఇవ్వాల్సిందిగా ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి లను ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేస్తూ ఈ విషయంలో రాష్ట్రానికి చెందిన ఎంపీలు ప్రధాని నరేంద్ర మోడీ, మరియు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ల పై ఒత్తిడి పెంచాలన్నారు. మన న్యాయమైన హక్కుల కోసం అందరం చేయి, చేయి కలిపి మన హక్కులు సాధించేవరకు పోరాడాలని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి. హనుమంతరావు, బీసీ సంఘం జాతీయ నాయకులు,ఆర్. కృష్ణయ్య, బిజెపి నాయకుడు ఉప్పు రవీందర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

**దమ్మపేట, మార్చి 30 ప్రభాతవార్త:**

రాష్ట్ర రాజధానిలో ఆశ వర్కర్ల సమస్యలపై ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల భాస్కర్ ఇతర నాయకుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట




ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత అధ్యక్షతన జరిగిన సభలో నాయకులు అర్జున్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు ప్రజలకు అనేక రకాల వైద్య సేవలు అందిస్తున్నారని కానీ వారికి ప్రతినెలా సక్రమంగా పారితోషకాలు అందటంలేదని అన్నారు. గత ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కల్పిస్తారని ఆశించిన ఆశలకు నిరాశే ఎదురైందని అన్నారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ మురహరిరఘు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఐక్యతతో పోరాడటమే మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు శారద, రాధా, శ్రీలత, సంధ్య, రజిని, రమణ, నాగమణి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వర్కర్స్ సమ్మెకు సిపిఐ మద్దతు

**అశ్వారావుపేట రూరల్, మార్చి 30 ప్రభాతవార్త:**

విద్యుత్‌శాఖలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న విద్యుత్ వర్కర్స్ తమకు కనీస వేతనాలు, విద్యార్హత ఉన్న ముందు నుండి పనిచేస్తున్న



వారికి కన్వర్షన్ చేయాలి అంటూ వివిధ డిమాండ్లతో స్థానిక కరెంట్ ఆఫీస్ వద్ద చేస్తున్న సమ్మె లో సిపిఐ అశ్వారావుపేట మండల సమితి, ఏఐటియుసి పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేశాయి. సిపిఐ అశ్వారావుపేట నియోజకవర్గం కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ విద్యుత్ కార్మికులు చేస్తున్న ఈ సమ్మెకు తమ పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను, డిమాండ్లను తక్షణమే తీర్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అశ్వారావుపేట మండల ఇన్చార్జ్ గన్నిన రామకృష్ణ, మండల కార్యదర్శి వగ్గెల అర్జునరావు, అశ్వారావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, ఏ ఐ టి యు సి నాయకులు చెన్నారావు, సిపిఐ నాయకులు, విద్యుత్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల ధర్నా

**అశ్వారావుపేట రూరల్, మార్చి 30 ప్రభాతవార్త:**

రాష్ట్ర రాజధానిలో ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల భాస్కర్ ఇతర నాయకులును అక్రమంగా అరెస్టు చేయటాని నిరసిస్తూ సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా




నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి అధ్యక్షతన జరిగిన సభలో పిట్టల అర్జున్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తమ సమస్యలు పరిష్కరించాలని వేతనాలు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ధర్నాలలో ప్రస్తుతం ఉన్న ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు మంత్రులు సమ్మె శిబిరాల వద్దకు వచ్చి ఆశ వర్కర్లకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఎంతకాలం అయినప్పటికీ ఆశ వర్కర్ల 18 వేల రూపాయలు వేతనం పెంచడానికి రేవంత్ రెడ్డి సర్కారుకు చేతుల రావటం లేదుని, గత ప్రభుత్వం మాదిరిగానే హక్కులు అడిగితే అరెస్టులు నిర్బంధాలకు పూనుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మురహరి రఘు నాగమణి సుభాని రత్నకుమారి వెంకాయమ్మ, మంగ, రాణి, రాఘవ, రజిని తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల హక్కులను కాపాడండి

**తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల హక్కులను హరిస్తూ వారిని ఆర్థిక వేధింపులకు గురిచేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. సుబ్బయ్య అన్నారు. సోమవారం ఆ శాఖ మండల అధ్యక్షులు కుంచం రామకృష్ణ అధ్యక్షతన తల్లాడ పెన్షనర్ల భవనంలో జరిగిన పెన్షన్ డే సందర్భంగా జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ 2024 నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగుల ప్రయోజనాలను విడుదల చేయకపోవడం హైకోర్టు తీర్పులను కూడా అమలు చేయకుండా ఉండటంతో ఆందోళన రాగా, కొంత మంది పెన్షనర్లు మరణించారని గుర్తు చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల పట్ల వివక్ష చూపుతుందన్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల పెండింగ్ బకాయిలన్నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి శరత్‌బాబు, రఘుపతిరెడ్డి, ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, నరసయ్య, చల్లా కృష్ణారావు, ఎం లక్ష్మయ్య, తిరుపతిరెడ్డి, అనసూర్యమ్మ, కోటేశ్వరరావు, సుతారి లలిత, వెంకట రామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ పెన్షనర్లను సన్మానించారు.






## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త**

మే డే కార్మికులు తమ రక్తం చిందించి సాధించుకున్న కార్మికుల




హక్కులను బిజేపి ప్రభుత్వం ఒక కలం పోటుతో రద్దు చేసిందని టియుసిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు అన్నారు. టియుసిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం తల్లాడలో నాలుగు లేబర్ కోడ్‌ల జీవో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.కృష్ణ, సత్యనారాయణ, బాలు, కృష్ణ, నరేష్, రమణ, రాఘవ, వెంకటేశ్వర్లు, రామకృష్ణ పాల్గొన్నారు.

## నేడు తల్లాడ పీహెచ్‌సిలో ఉచిత హెల్త్ క్యాంప్

**తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త**



తల్లాడ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ప్రత్యూష తెలిపారు. ఈ క్యాంప్‌కు ఖమ్మం ప్రభుత్వాసుపత్రి ప్రముఖ స్పెషలిస్ట్ డాక్టర్లు హాజరవుతారని, హాజరైన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు

**వైరా రూరల్ మార్చి 30 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క జ్యేష్ట కుమారుడు చి.సూర్య విక్రమాదిత్య చి.ల. సౌ సాక్షి ల వివాహానంతరం తేదీ 05042026 సమయం ఉదయం 10 గంటలకు ఖమ్మం వైయస్సార్ కాలనీ రోడ్ గ్రీన్ హిల్స్ లో జరగబోతున్న రిసెప్షన్ వేడుక సందర్భంగా ఈరోజు వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలోని కాంగ్రెస్ జిల్లా నాయకులు మచ్చా బుజ్జి ఆధ్వర్యంలో మొదటి కార్డు శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా పూజలు జరిపించి పెద్ద ఎత్తున మేళతాళాలతో ప్రతి ఇంటింటికి తిరుగుతూ బొట్టుపెట్టి కుటుంబ సమేతంగా ఆహ్వానిస్తూన్నారు ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కూరాకుల ప్రసాద్ ,మాజీ సర్పంచ్ సత్యప్రసన్నంబ, మట్టూరి నాగేశ్వరావు,మాజీ సొసైటీ చైర్మన్ గాలి శ్రీనివాసరావు, మొక్కా గోపాలకృష్ణ గ్రామ ఉప సర్పంచ్ జంగా పుష్పావతి,వార్డు సభ్యులు బొడ్డు తిరుపతమ్మ, నారపోగు కోటమ్మ,నారపోగునాంచారయ్య,పింగుల తిరుపతయ్య, జమీల్, దుద్దుకూరి అనిల్, మరియూ గోళ్ళ నిర్మల,డ్రైవర్ వెంకటి,మందడపు షరబయ్య,మొక్క రాములు, సాగినేని నాగేశ్వరావు, కూరకుల గోపి,మోలాలి, నారపోగు ఉదయ్, కొత్తపల్లి కిరణ్ , నాగరాజు,తిరుపతిరావు, తడికమల్ల శివ,బోధనాచారి, నారపోగు ఏసు, అంగిడి యాదగిరి, కూరకుల వీరబాబు,సైద మరియూ తదితరులు పాల్గొన్నారు....



## పేటలో కొడంగల్ రైతుల పర్యటన పామాయిల్ తోటల పరిశీలన

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నియోజకవర్గం కొడంగల్‌లో భారీ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ నిర్మాణం ఆకాంక్షలో భాగంగా కొడంగల్ నియోజకవర్గ రైతులు సోమవారం అశ్వారావుపేటకు అధ్యయన యాత్రకు వచ్చారు. ఇప్పటికే ఆయిల్ పామ్ సాగులో ముందంజలో ఉన్న ఆ ప్రాంతంలో రైతులు సాగు విధానాలు, పంట నిర్వహణ, దిగుబడులపై అవగాహన పొందారు. కొడంగల్ నియోజకవర్గంలో ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, రైతుల ఆదాయం పెంపు, పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా ఈ యాత్ర కొనసాగినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, కాడ చైర్మన్ (కొడంగల్ డెవలప్‌మెంట్ అథారిటీ) వెంకట్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ ఓఎస్‌డి కిరణ్ కుమార్, ఓపిడి మేనేజర్ ప్రవీణ్ రెడ్డి, జిల్లా మేనేజర్ శంకర్‌లు పాల్గొని రైతులకు సూచనలు అందించారు. కొడంగల్,నారాయణపేట ప్రాంత రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కొడంగల్‌లో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ స్థాపనతో రైతులకు కొత్త అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలు నేరవేర్చాలి

**మహిళలకు 2500 హామీని వెంటనే అమలు చేయాలి**

**వివాహ సమయంలో తులం బంగారం ఇవ్వాలి**

**విద్యార్థినీలకు స్కూటీలు పంపిణీ చేయాలి**

**హామీల అమలుకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి.**

**ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత.**

**వైరా రూరల్ అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ.**

*వైరా రూరల్ మార్చి 30 ప్రభాతవార్త*

మహిళలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, మహిళలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని, హామీల అమలు కోసం బడ్జెట్ లో నిధులు కేటాయించాలి ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ అన్నారు. వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) గ్రామ కమిటీని 19 మంది సభ్యులతో ఎన్నుకున్నారు. ఐద్వా అష్ణగుర్తి గ్రామం అధ్యక్షురాలుగా మోదుగు లక్ష్మి, కార్యదర్శిగా కంచర్ల రమాదేవి, ఉపాధ్యక్షురాలుగా కంచర్ల అనూష, సహాయ కార్యదర్శిగా నారపోగు జమలమ్మ, కంచర్ల స్రవంతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలను అమలుకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత, బాణాల వెంకట్రావమ్మ మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరుతో మహిళలకు అనేక హామీలిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండున్నరేండ్లుగా వాటిని అమలు చేయకుండా మహిళలను మోసం చేసిందని, బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా ఇంకా మహిళలను మభ్యపెట్టాలని చూస్తున్నదని విమర్శించారు. వంద రోజుల్లోనే హామీలు అమలు చేస్తామని మహిళలను నమ్మించి ఓట్లు వేయించుకొని, అధికారంలోకి వచ్చి 25 నెలలు గడిచినా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మహిళకు నెలకు రూ.2500, పెళ్లి సమయంలో తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీ ఇస్తామని ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. హామీలిచ్చి బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా కాంగ్రెస్ మహిళలను మోసగించిందని విమర్శించారు. మహిళలకు ఇచ్చిన హామీలు అమలయ్యే వరకూ ఐద్వా పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అష్ణగుర్తి సర్పంచ్ కంచర్ల అనిత, 9వ వార్డు మెంబర్ కంచర్ల వెంకటమ్మ, ఐద్వా గ్రామ కమిటీ సభ్యులు కంచర్ల మరియమ్మ, కంచర్ల బుల్లెమ్మ, కంచర్ల లక్షి ్మ, కంచర్ల సునీత, కంచర్ల జయమ్మ, పెద్దప్రోలు చిన్న వెంకమ్మ, ఆదిమళ్ళ రమణ, మోదుగు దుర్గ, మోదుగు లలిత, గంధం బాగ్యమ్మ, గంధం శ్రావణి, ఆదిమళ్ళ వసంత, కారుమంచి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సాగుచేసిన మొక్కజొన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్**

*వైరా టౌన్ మార్చి 30 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రబీ సీజన్లో పండిన మొక్కజొన్నలు కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మార్క్ ఫెడ్ కేంద్రాలు ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయం లో రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు, మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో లక్ష ఎకరాల్లో పైగా రబీ సీజన్లో మొక్కజొన్న సాగు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు మొక్కజొన్నలు క్వింటాకు 1600, 1700 రూపాయలు కు కొనుగోలు చేస్తున్నారని దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు ప్రభుత్వం మద్దతు ధర క్వింటాలకు ఇరవై నాలుగు వందల రూపాయలు ఉందని మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి రైతులకు మద్దతు ధర అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రైతులు పాల్గొన్నారు



## రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే.. ప్రాణాలకు భద్రత.. ఏసీపీ

*కొణిజర్ల మార్చి 30 ప్రభాత వార్త :*

అవగాహనతో కూడిన రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రాణాలకు రక్షణతో కూడిన భద్రత ఉంటుందని ఏసీపీ సారంగపాణి సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల స్వచ్ఛ అభివృద్ధి కోసం 99రోజుల ప్రజా పాలన ప్రగతికి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా వారోత్స వాల అవగాహనా కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నాడు మండలపరిధిలో విజయ ఇంజనీరింగ్ కళాశాలలో మండల పరిధిలో ఉన్న ఆయా గ్రామం సర్పంచులు అధికారులు నాయకులతో కలిసి విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక వైరా ఈసీపీ సారంగపాణి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు విధిగా పాటించాలని,రోడ్డుపై వెళ్లే ప్రతి ఒక్కరు వాహనాలు నడిపే టప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించడం,అధిక వేగం, నిరక్ష ్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని, ప్రజలు,విద్యార్థులకు సూచించారు.ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా మనతో పాటు ఇతరుల ప్రాణాలను భద్రంగా కాపాడవచ్చని తెలిపారు.విద్యార్థులు కేవలం విద్యలోనే కాదు, జీవిత భద్రత, సామాజిక బాధ్యత, చట్టాల పట్ల గౌరవం వంటి అంశాల్లో కూడా ముందుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వైరా వెంకట ప్రసాద్, స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ సురాజ్, విజయ కళాశాలల ప్రిన్సిపాల్, సిబ్బంది, పలు గ్రామాల సర్పంచ్ లు, అధికారులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## బానోత్ జమలి దశదినకర్మకు బియ్యం వితరణగా అందజేసిన బిజెపి జిల్లా నాయకులు మోహన్ నాయక్

*కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలోఇటీవల మృతి చెందిన బానోత్ జమలి దశదినకర్మ కు బిజెపి జిల్లా నాయకులు ధరావత్ మోహన్ నాయక్ 50 కిలోల బియ్యం ను వారి కుటుంబ సభ్యులకువితరణగా అందజేశారు.జమలి మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు ధరా వత్ బాలకృష్ణ నాయక్,జిల్లా నాయకులుధరావత్ సురేష్ నాయక్,సందీప్ నాయక్,ఎల్ హెచ్ పి హెచ్ ఎస్ జిల్లా అధ్యక్షురా లు జ్యోతిబాయ్,స్వప్న,రాజు,రమేష్,కళ్యాణ్, బద్రి,బద్రు నాయక్, బబ్లు,అశోక్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.






## వ్యవసాయయంత్రాలు సబ్సిడీ పైపంపిణీ.

*వైరా రూరల్ మార్చి 30 ప్రభాత వార్త*

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ పై అందిస్తున్న వ్యవసాయ




యంత్రాలు ను వైరా ఎంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్ సహకారం తో స్నానాల లక్షీ ్మపురం కు చెందిన లబ్దిదారులు అమ్మిక వెంకటేశ్వరరావు కోడూరి ఛేబి రాణి లకు రోటా పట్లర్ ల ను వైరా వ్యవసాయ కార్యాలయం నందు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ ఓ మంజుఖాన్ సర్పంచ్ నూతి వెంకటేశ్వరరావు వైరా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య మాజీ ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ కోడూరి సత్యనారాయణ వాసంశెట్టి ప్రసాద్ మర్రి రామారావు ఏ ఈ ఓ రాజేష్ పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల డిమాండ్లు పరిష్కరించాలి

**ఆశా వర్కర్ల చే రాస్తారోకోసిఐటియు నేత నరేంద్ర**

*కారేపల్లి: మార్చి 30 ప్రభాతవార్త*

ఆశా వర్కర్స్ చలో హైదరాబాద్ కు ఆశ వర్కర్ వెళ్లకుండా గృహాలు పోలీస్ స్టేషన్ల వద్ద పోలీసులు నిర్బంధించడం ప్రజాపాలన కిందకు రాదని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర విమర్శించారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధ అధ్యక్షతన సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నేత నరేంద్ర మాట్లాడుతూ ప్రజల పాలన అని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యలు చర్చకు పెట్టాలని వివిధ రంగాల కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునివ్వగా అనుమతి ఇచ్చి ఆశా వర్కర్లను హైదరాబాద్ రాకుండా పోలీసులను ఉపయోగించి నిర్బంధించడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఆశ వర్కర్స్ కనీసమైన హక్కులని 18 ఫిక్స్డ్ వేతనం, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గత సమ్మె కాలపు హామీలు నెరవేర్చడం, కార్మికులుగా గుర్తించాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు కోరుతున్నట్టు తెలిపారు. ధర్నాకు చాలా రోజుల ముందుగానే ఇచ్చినప్పటికీ పీహెచ్సీ స్థాయి నుంచి దశల వారి ఆందోళన చేస్తూ తమ సమస్యలు విన్నవించుకుంటున్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు ప్రభుత్వం వ్యవహరిస్తూ ఆశా లను మోసం చేస్తున్నదని తెలిపారు. సమస్యలు పరిష్కరించే ఉద్దేశం లేకనే మహిళలని చూడకుండా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశాల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల సమ్మెలోకి వెళ్లే పరిశుద్ధాక తెచ్చుకోవటానికి నరేంద్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు వాంకుడోత్ కమల, ఉపాధ్యక్షురాలు జంగా కళ్యాణి, సరస్వతి, చంద్రమ్మ, దేవి, మేదరి కుమారి,పద్మ, భారతి, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు



## పారిశుద్ధ్య కార్యక్రమంపై దృష్టిపెట్టిన సర్పంచ్..

**సత్తుపల్లి మార్చి 30 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కిష్టారం గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు పారిశుధ్య కార్యక్రమాలు, త్రాగునీటి సమస్యపై దృష్టి పెట్టారు. ఈ వేసవికాలంలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు గాను తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలిపారు. అదేవిధంగా గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు కూడా చేపడుతున్నట్లు ఈ సందర్భంగా కిష్టారం గ్రామంలో సోమవారం స్వయంగా సర్పంచ్ నరుకుల్లరాజేశ్వరి అప్పారావు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు విషయం గానీ త్రాగునీటి సమస్య విషయాలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని గ్రామ సర్పంచ్ రాజేశ్వరి అప్పారావు తెలియజేస్తున్నారు.

## జేవిఆర్ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం...

**- హాజరై విద్యార్థిలకు వడ్డించిన వైస్ చైర్ పర్సన్ సుమలత...**

**సత్తుపల్లి మార్చి 30 ప్రభాతవార్త :**



సత్తుపల్లి ప్రభుత్వ జలగం వెంగళరావు డిగ్రీ కళాశాలలో విద్యాదీక్షకు అనుబంధంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు సత్తుపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బొంతు సుమలత పాల్గొనిఆమెవిద్యార్థులందరికీ స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థుల శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకుని వేసవి కాలంలో మధ్యాహ్న భోజనాన్ని అందించడం చాలా మంచి కార్యక్రమమని అన్నారు. విద్యార్థులు ఈ భోజన సదుపాయాన్ని వినియోగించుకుని తమ భవిష్యత్తును మంచి మార్గంలో తీర్చిదిద్దుకోవాలని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని బొంతు సుమలత ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.గోపి అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్...

**సత్తుపల్లి మార్చి 30 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇల్లు చొప్పున మంజూరు చేసింది. సత్తుపల్లి నియోజకవర్గంలో జిల్లా మంత్రులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లసహాయసహకారాలతో మున్సిపాలిటీలో పేద ప్రజలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు స్వయంగా లబ్ధిదారులు నిర్మించుకోగా 17వ వార్డులోని సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, ఎస్. కె హకీమ్ ,చెవ్వ స్వరూప రాణి, మాజీ కౌన్సిలర్ వేములపల్లి మధు, బుడే, వలి, సాదిక్ , చెవ్వ మధు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిపూట బడుల సమయాన్ని తగ్గించాలి



**పెనుబల్లి, మార్చి 30, ప్రభాతవార్త:** వాతావరణ దృష్ట్యా పెరుగుతున్న ఎండలు, ఇతర కారణాల వలన రాష్ట్ర విద్యాశాఖ ఒంటిపూట బడులను పెడితే రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులను తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా ఒంటిపూట బడుల సమయాన్ని 1.30 వరకు పెంచిన అధికారులు తక్షణమే తగ్గించాలని ఎస్ఎఫ్ఎస్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజు, నాయకులు లోకేష్, త్రినాథ్, లోహిత్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ నేతల అరెస్టును ఖండించిన బ్రాంచ్ సెక్రటరీ.. సుధాకర్...

**సత్తుపల్లి మార్చి 30 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో సింగరేణి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని సింగరేణి నీ రక్షి ంచుకోవడం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సేవ్ సింగరేణి జాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని సింగరేణి ఏరియాలో విజయవంతం చేసి సోమవారం సింగరేణి హెడ్ ఆఫీస్,కొత్తగూడెంలో ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నేతల్ని అక్రమంగా పోలీసులు అరెస్టు చేయటాన్ని సత్తుపల్లి సింగరేణి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ ఖండించారు. సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కరించాలనిశాంతియుతంగా ధర్నా చేస్తున్న సిపిఐ నేతలు కె నారాయణ, షాబీర్ పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ( ఏఐటీయూసీ) వాసిరెడ్డి సీతారామయ్య, రాజకుమార్, తదితర ప్రముఖులను పోలీసులు అరెస్టు చేయటాన్ని బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో పత్రికలకు తెలిపారు. ఈ ప్రకటనలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు ధారా భీమయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ పి సూర్య ప్రకాష్, ఏఐటీయూసీ నాయకులు ఆర్ భరణి, జీ నరసింహారావు, ఏ కిషోర్ కుమార్, డి ప్రసాదు, బి మధు కుమార్, విభద్రు ,భరత్ శ్రీను, బి శేఖర్ ,పి నరేందర్ , సమంత ,బి తిరుపతి, ప్రేమ్ కుమార్, రాంబాబు, రవికుమార్ , చావ కృష్ణ, బన్ను , అజయ్, తదితరులు అరెస్ట్ ను ఖండించిన వారిలో ఉన్నారు.

## లింగాల సర్పంచ్ కృష్ణకు మాజీ ఎంపీ నామ పరామర్శ

**కల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త:**



కల్లూరు మండలం లింగాల గ్రామ సర్పంచ్ వేము కృష్ణ తండ్రి అజరయ్య ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ విషాద వార్త తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెంటనే స్పందించి సర్పంచ్ కృష్ణకు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా అజరయ్య మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసిన మాజీ ఎంపీ నామ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.




## టెక్ ఫెస్ట్‌లో మెరిసిన కొత్తగూడెం పాలిటెక్నిక్ విద్యార్థులు

**రుద్రంపూర్, మార్చి 30 ప్రభాతవార్త:**



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి సృజన టెక్ ఫెస్ట్ వంటి వేదికలు కీలకమని ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్రస్థాయి సృజన టెక్ ఫెస్ట్ 2025-26 పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను సోమవారం కళాశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని విజేతలతో పాటు వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థుల సాంకేతిక ప్రతిభ, సృజనాత్మక ఆలోచనలు వెలుగులోకి రావడానికి ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగపడతాయని సికింద్రాబాద్‌లోని ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాల, రామంతాపూర్‌లోని (జేఎన్జీపీటీ) జోహార్ లాల్ నెహ్రూ గవర్నమెంట్ పాలిటెక్నిక్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రతిభ చాటి విజేతలుగా నిలవడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, ప్రాయోగిక దృష్టితో ప్రత్యేక గుర్తింపు సాధించారని తెలిపారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులు"స్మార్ట్ అండ్ సస్టైనబుల్ ఇన్నోవేషన్ ఇన్ సివిల్ ఇంజినీరింగ్" అనే అంశంపై ప్రాజెక్ట్ ప్రదర్శించారు. వాస్తవ జీవన మౌలిక వసతుల సమస్యలకు స్మార్ట్ పరిష్కారాలు, స్థిరమైన నిర్మాణ పద్ధతులు, ఆధునిక డిజైన్ ఆలోచనలను ప్రతిపాదిస్తూ న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు. అలాగే మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులు"స్మార్ట్ అండ్ సస్టైనబుల్ క్రాప్ మేనేజ్‌మెంట్" అనే అంశంపై వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. వ్యవసాయ రంగంలో స్మార్ట్ పద్ధతులు, యాంత్రిక పరిష్కారాలు, వనరుల సమర్థ వినియోగంపై తమ ఆలోచనలను వివరించి ప్రశంసలు అందుకున్నారు. ఈ విజయానికి మార్గదర్శకులుగా నిలిచిన సివిల్ ఇంజినీరింగ్ విభాగపు లెక్చరర్ జె. హరికృష్ణ, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగపు సీనియర్ లెక్చరర్ కె.టి. రఘురాంలను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీల్లో మరిన్ని విజయాలు సాధించి కళాశాల పేరు నిలబెట్టాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**- సీపీఎం పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి వర్గం సభ్యులు తన్నీరు క్రిష్ణార్జునరావు**



**కల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త:** కల్లూరు మండలం లో గత పదిహేను రోజులుగా వరికోతలు ప్రారంభం అయ్యాయి. కానీ ఇప్పటి వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు తమ ధాన్యం అమ్మడానికి కొనుగోలు కేంద్రాలు లేక పోవడంతో దళారులకు ధాన్యం అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది అని దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవో ఏ. రమేష్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు సామినేని హనుమంతరావు, పార్టీ మండల కమిటీ సభ్యులు దోమతొట్టి పుల్లయ్య, పార్టీ నాయకులు నాయుడు చందర్ రావు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి బౌద్ధ స్తూపం అభివృద్ధి పై కేంద్రం దృష్టి సారించాలి

**జాతీయ బౌద్ధ పర్యాటక సర్క్యూట్ లో ఈ ప్రాంతాన్ని చేర్చాలి**

**లోక్‌సభలో 377 నిబంధన ద్వారా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి వెల్లడి**

*నేలకొండపల్లి మార్చి 30 ప్రభాతవార్త:*



ఖమ్మం జిల్లా లోని నేలకొండపల్లి నందు గల బౌద్ధ స్తూపాన్ని అభివృద్ధి చేసి, జాతీయ బౌద్ధ పర్యాటక సర్క్యూట్ లో చేర్చాలనిఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. సోమవారం లోక్‌సభలో 377 నిబంధన కింద ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఈ ప్రాచీన వారసత్వ కట్టడాన్ని సంరక్షి ం చేందుకు తక్షణ చర్యలు అవసరమని పేర్కొన్నారు. చారిత్రక ప్రాముఖ్యత గల నేలకొండపల్లి బౌద్ధ స్తూపం దక్షి ణ భారతదేశంలో ముఖ్యమైన బౌద్ధ వారసత్వవారసత్వ క్షేత్రంగా నిలిచిందని చెప్పారు. క్రీ.శ. 34 శతాబ్దాలలోశాతవాహన,రాజవంశాల కాలంలో ఇది వికాసం సాధించినట్లు పురావస్తు పరిశోధనలు తెలియజేస్తున్నాయన్నారు. తవ్వకాలలో మహాస్తూ పాలు, విహారాలు, ఇటుక నిర్మాణాలు, బుద్ధ విగ్రహాలు, రోమన్, భారతీయ నాణేలు వెలుగులోకి రావడం దీని ప్రాధాన్యతను మరింత స్పష్టంచేస్తోం దన్నారు. ఎంతో చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ఈ స్థూపం వద్ద మోలిక సదుపాయాలు కల్పించవలసిన అవసరం ఎంతో ఉందని చెప్పారు. ఇంత ప్రాముఖ్యత ఉన్నప్పటికీ ఈ స్థలం ఇప్పటికీ నిరక్ష్యాన్లికి గురవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రహదారులు, సూచిక బోర్డులు, పారిశుధ్యం, భద్రత వంటి మోలిక సదుపాయాలు లేవని, సంరక్షణ లోపంతో నిర్మాణాలు దెబ్బతింటున్నాయని కూడా సూచించారు.జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండపల్లిని చేర్చాలని ఆయన చెప్పారు.పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సమగ్ర సంరక్షణ చేపట్టాలని, స్థలంలో మ్యూజియం, ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన కేంద్రాన్ని కోరారు. అలాగే జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండపల్లిని చేర్చితే దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ వారసత్వ కట్టడాన్ని పరిరక్షి స్తూ, తెలంగాణలో సాంస్కృతిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా ఉద్యమాలే లక్ష్యంగా మలిదశ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రాన్ని సాధించింది పాటే...

**అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఖమ్మం జిల్లా 7వ మహాసభలు విజయవంతంగా ముగిశాయి.**

**మహా సభలలో పాల్గొని ఉపన్యాసం ఇస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ మాగి వెంకన్న.**

*తిరుమలాయపాలెం మార్చి 30 (ప్రభాత వార్త)*

నాటి తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం నుండి, నేటి తెలంగాణ మలిదశ ఉద్యమం వరకు పాటతో ప్రాణం పోసి ఉద్యమాన్ని బతికించినటువంటి చరిత్ర అరుణోదయ కళారంగానికే ఉన్నదని, అసిస్టెంట్ ప్రొఫెసర్ మాగి వెంకన్న అన్నారు. సోమవారం తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఖమ్మం జిల్లా ఏడవ మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ.. నక్సల్బరి శ్రీకాకుళ సాయిద రైతాంగ పోరాటం వారసత్వ ంగా పునికిపుచ్చుకొని పాట ప్రయాణం చేసిందని సుబ్బారావు పాణిగ్రాయి జముడికా సంకనేసుకొని ప్రజలను చైతన్యం చేస్తూ ఒగ్గు కథలు బుర్రకథలు వీధి నాటకాలతో దొరల అహంకారాన్ని దెబ్బతీసే విధంగా పాటలతో బుర్రకథలతో సమాజాన్ని మేల్కొల్పి ఉద్యమాల్ని అనేక రకాలుగా రూపొందించినదాంట్లో, పాటే ప్రధాన పాత్ర పోషించిందని వారు అన్నారు. 1974లో ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు (తాత) నేతృత్వంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఏర్పడి నేటికీ 54 సంవత్సరాలు పూర్తి అయిందని ఈ 54 సంవత్సరాల సుదీర్ఘ జీవితంలో ఎంతోమంది పాటకు పురుడు పోసి ఉద్యమాలను నిలబెట్టారని అందులో అరుణోదయ రామారావు, కానూరి వెంకటేశ్వరరావు, వై అన్వేషి మరెందరో తమ విలువైన ప్రాణాలను ఈ ఉద్యమానికి అందించారని వారు అన్నారు. విప్లవోద్యమంలో అనేక ఒడిదుడుకులు ఉన్నప్పటికీ పాటనే పునాదిగా చేసుకొని సాగిన ఉద్యమాలలో పాటను ముందుకు తీసుకువెళ్లారని వారు అన్నారు. నేటి సమాజంలో కొనసాగుతున్న రుగ్మతలు నాటి సమాజంలో దొరలకు వ్యతిరేకంగా బండి వెనక బండి గట్టి 16 బండ్లు కట్టి ఏ బండిలో పోతావు కొడకో నైజాం సర్కారోడాఅన్న పాట ప్రజలను రైతాంగాన్ని మేల్కొల్పిందని చైతన్యం చేసిందని అటువంటి పాటలు నేడు కనుమరుగైపోతున్న మాటను పాలకులు తమ ఆధిపత్యం లోకి తీసుకొని ప్రజలను చైతన్య పరిచే పాటలు కాకుండా పాలకులకు వత్తాసు పలికే విధంగా వేదికలను చేసుకొని నడుపుతున్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయగిరి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్రప్రసాద్ రాష్ట్ర నాయకురాలు పి లక్షి ్మ జిల్లా నాయకులు వై ప్రకాష్ అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బానోత్ కిషన్ పోలేపొంగు నాగయ్య సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మండల నాయకులు గొర్రెపాటి వీరస్వామి, అచ్చ ఉప్పలయ్య, పోలపొంగు నాగయ్య ,మాగి విజయ్, గ్రామ కార్యదర్శి పాలవాయి నాగయ్య, లక్ష ్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన 7 ధాబా ను ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి

*ఖమ్మం రూరల్, ప్రభాతవార్త :*

ఏదులాపురం మున్సిపాలిటీలోని కోదాడ క్రాస్‌రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 7ధాబాను సోమవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభిచారు. ఈ నూతన దాబాను మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, మున్సిపల్ వైస్ చైర్మెన్ తమ్మినేని నవీన్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఖమ్మం నగరంతో పాటు దినాదినావృద్ధి చెందుతుందన్నారు. ఖమ్మం నగరంలోని ప్రజలు ఏ విధంగా శ్రేష్టకరమైన హోటల్స్ ఉన్నాయో అదే విధంగా నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఈ దాబాలు ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. దాబా యాజమాని షేక్ జహీద్‌ను అభినందించారు. అంతేకాకుండా రుచికరమైన వంటలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డిని శాలువాతో ప్రత్యేకంగా సన్మానించి కృతజ్ఞతలు తెలపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బుర్ర మహేష్, దండి శ్రీజ, నాయకులు, నూకల రాంమోహన్‌రెడ్డి, శేషిరెడ్డి, సురేష్ నాయక్, తోట రమేష్, వెంపటి వెంకన్న , బోయిన సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# యువత క్రీడారంగంలో రాణించాలి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**బిజెపి జిల్లా నాయకులు ధరావత్ మోహన్ నాయక్**

*కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:*

యువత క్రీడల పట్ల సంపూర్ణ అవగాహ న అలవర్చుకొని రాణించి ఉన్నత శిఖ రాలను అధిరోహించాలని బిజెపి జిల్లా నాయకులు ధరావత్ మోహన్ నాయక్ పిలుపునిచ్చారు.కామేపల్లి మండలంజోగ్గూడెం గ్రామ యువతకు సోమవారంస్పోర్ట్స్ కిట్లు ను వితరణగా అందజేశారు.ఈ సందర్భంగా మోహన్ నాయక్ మా ట్లాడుతూ యువత విద్యారంగం తోపాటు క్రీడారంగంలో రాణించటం ఎంతో అవసరమన్నారు.సత్ప్రవర్తనతో మెలిగి ఆదర్శవంతమైన జీవనాన్ని సాగించాలని కోరారు.క్రీడలు శారీరక మానసిక ఉల్లాసా నికి ఎంతగానో దోహదపడతాయన్నారు.ఐక్యమత్యాన్ని సైతం పెంపొందిస్తాయని అన్నారు.క్రీడల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రా మ అధ్యక్షులు ధరావత్ బాలకృష్ణ నాయ క్,జిల్లా నాయకులు ధరావత్ సురేష్ నా యక్,సందీప్ నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షురాలు జ్యో తి బా యి , స్వ ప్న, రాజు,మాలోత్ కుమార్, రమేష్ ,కళ్యాణ్, బద్రి,బద్రు నాయక్,బబ్లు,అశోక్,శ్రీకాంత్, గ్రామ యూత్ పాల్గొన్నారు.






# మండల తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన పి.రాంప్రసాద్

*నేలకొండపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండతహసీల్దార్ గా పి.రాంప్రసాద్ సోమవారం ఇక్కడి మండల తహసీల్దార్ కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ



మండల తహసీల్దారుగా పని చేస్తున్న ఒరుగంటి వెంకటేశ్వర్లు సింగరేణి మండల తహసీల్దార్ గా బదిలీ అయ్యారు. ఖమ్మం రూరల్ మండ తహసీ ల్దార్ గా పని చేస్తు పి.రాంప్రసాద్ బదిలీ పై ఇక్కడికి వచ్చారు. మండల తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన పి.రాంప్రసాద్ కుమండల డిప్యూటీ తహసీల్దార్ కనకం నరసింహారావు, ఆర్ఐ లు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్ రావు, జిపిఓ లు, కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది స్వాగ తం పలుకుతూ శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

# మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలి

**మండల సిపిఎం కార్యదర్శి కె.వి.రామిరెడ్డి డిమాండ్**

**తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం శ్రేణులు ధర్నా ఆందోళ**

*నేలకొండపల్లి మార్చి 30 ప్రభాతవార్త:*

మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కె.వి.రామిరెడ్డి డిమాండ్ చేశారు. మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు సోమవారం నేలకొండపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా ఆందోళన నిర్వహించారు. అనంతరం మండల డిప్యూటీ తహసీల్దార్ కనకం నరసింహారావుకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె.వి రామిరెడ్డి మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో సుమారు 30 వేల ఎకరాలలో వరి సాగుచేసి, కోతలు ప్రారంభించారని ఇంతవరకు ఒక్క కొనుగోలు కేంద్రం ప్రారంభించలేదని ఆయన విమర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేనందున రైతులు తక్కువ ధరకే ప్రైవేటు వ్యాపారస్తులకి అమ్ముకోవాల్సి వస్తున్నదని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలో సుమారు 5వేల ఎకరాలలో మొక్కజొన్న సాగుచేసారని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మార్క్ఫెడ్ ద్వారా ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇంత వరకు అమలుకు నోచుకోలేదని ఆయన విమర్శించారు. అలాగే, మొక్కజొన్న ఎకరానికి 25 కింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని నిబంధన విరుద్ధమైనదని ఆ నిబంధనని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ నెల చివర వరకు సాగర్ జలాలు కాలవ చివర పంట పొలాల వరకు సరఫరా చేయాలన్నారు. పొలాలు ఇప్పుడే పొట్ట దశకు ఉన్నాయని ఆ పంట పొలాలని రక్షి ంచాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకన్న, ఎడ్ల తిరుపతిరావు, దుగ్గి నరసిం హారావు, కాల్వ కోటేశ్వరరావు, పెరుమాళ్ళు, బలుసు ప్రమీల పాల్గొన్నారు.



# రేడియాలజిస్ట్ సేవల్లో జిల్లా నూతన రికార్డ్

**ఇక నుంచి అన్ని ఏజెన్సీ ఆసుపత్రుల్లో రేడియాలజిస్టులు...**

**గర్భిణీలకోసం టిఫ్ఫా స్కాన్ సేవలు అందుబాటులో**



**కొత్తగూడెం, మార్చి 30 ప్రభాతవార్త:** మారుమూల ఏజెన్సీ వాసులకు సర్కారు వైద్యం మరింత చేరువ కానుంది. వేలకు వేలు టచ్ చేసి గర్భిణీలు స్కానింగ్ చేయించుకోలేక పడుతున్న ఇబ్బందులకు ఇక తెరపడింది. సర్కార్ దవాఖానాలోని అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో ఏజెన్సీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ వైద్యరంగం మరో కీలక మైలురాయిని అధిగమించింది. జిల్లా వ్యాప్తంగా అన్ని ఏజెన్సీ ఆసుపత్రుల్లో రేడియాలజిస్టులను నియమించి, టిఫ్ఫా స్కాన్ (టార్గెటెడ్ ఇమేజింగ్ ఫర్ ఫెటల్ అనామలీస్) వంటి అత్యాధునిక స్కానింగ్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి భద్రాద్రి వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు నూతన రికార్డును నెలకొల్పాయి.

**రేడియాలజిస్ట్ సేవల్లో జిల్లా నూతన రికార్డ్...**

దూర ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన మాతృశిశు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా అధికారులు దశలవారీగా తీసుకున్న చర్యలు ఫలితాన్నిస్తున్నాయి. గతంలోనే అన్ని ప్రధాన ఆసుపత్రుల్లో ప్రసూతి వైద్యులను నియమించడం ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రసూతి సేవలు గణనీయంగా మెరుగుపడ్డాయి. ఫలితంగా ప్రతి నెల డెలివరీలు, సిజేరియన్ శస్త్రచికిత్సలు, ట్యూబెక్టమీలు, ఇతర మాతృసేవలు పెరిగాయి. ఈ క్రమంలో రేడియాలజీ సేవలను మరింత బలోపేతం చేస్తూ, భద్రాచలం, ఎల్లందు, పాల్వంచ, మణుగూరు ఆసుపత్రుల్లో ఇప్పటికే టిఫ్ఫా స్కాన్ సేవలు అందుబాటులో ఉండగా, అశ్వారావుపేట, చర్ల ప్రాంతాల్లో రేడియాలజిస్టుల కొరత ఒక ప్రధాన సవాలుగా నిలిచింది. గత కలెక్టర్ జితేష్ పాటిల్, డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు ప్రయత్నాలతో టిఫ్ఫా స్కానింగ్ యంత్రాలు సమకూర్చబడగా, ప్రస్తుత జిల్లా కలెక్టర్ అంకిత్ చౌరవతో కొత్త రేడియాలజిస్టును అశ్వారావుపేట, చర్ల ఆసుపత్రులకు నియమించి ఈ లోటును పూర్తిగా అధిగమించారు.

**ఏజెన్సీ వాసులకు వరం...**

సహజంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రేడియాలజిస్టులను నియమించడం అత్యంత క్లిష్టమైన పని అయినప్పటికీ, జిల్లా పరిపాలన పట్టుదల, సమన్వయంతో ఈ సవాల్‌ను విజయవంతంగా ఎదుర్కొని, జిల్లాలోని ఆరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తి స్థాయిలో రేడియాలజీ సేవలను అందుబాటులోకి తీసుకురావడం విశేషం. ఇప్పటి వరకు అన్ని మాతృసేవలు అందుబాటులో ఉన్నప్పటికీ టిఫ్ఫా స్కాన్ లేకపోవడం ఒక లోటుగా ఉండగా, ఇప్పుడు ఈ సౌకర్యం అందుబాటులోకి రావడం తో గర్భిణీలు పూర్తి స్థాయి మాతృసేవలను తమ ప్రాంతాల్లోనే పొందగలుగుతున్నారు. గర్భంలోని శిశువు అవయవాల అభివృద్ధిని వివరంగా పరిశీలించి, పుట్టుకలో వచ్చే లోపాలను ముందుగానే గుర్తించేందుకు టిఫ్ఫా స్కాన్ ఎంతో ఉపయోగపడుతుంది. ఇది గర్భిణీకి సకాలంలో సరైన వైద్య నిర్ణయాలు తీసుకునేందుకు సహాయపడుతూ తల్లిశిశువు భద్రతను మెరుగుపరుస్తుంది. అలాగే గర్భిణీ స్త్రీలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రయాణ సమయాన్ని, ఖర్చులను తగ్గిస్తుంది. ప్రత్యేకంగా పేద, గిరిజన గర్భిణీలకు ఈ సేవలు ఎంతో మేలు చేస్తాయని, ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు తెలిపారు.



# సింగరేణి హెడ్డాఫీస్ ముట్టడి ఉద్రిక్తత

**పోలీసులు, నేతల మధ్య తీవ్ర వాగ్వివాదం..**

**తోపులాట సిపిఐ నేతలు నారాయణ, సాబీర్ పాషా, యూనియన్ నాయకులు వాసిరెడ్డి, రాజ్ కుమార్ అరెస్టు**

**నేతల నిర్బంధం..! టౌన్ పోలీస్‌స్టేషన్కు తరలింపు**

**కొత్త గనుల ప్రారంభంపై యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం**

**ఏసీబీ విచారణ సాకుతో మెడికల్ బోర్డును నిలిపివేయడం సరైంది కాదు**

**కొత్తగూడెం, మార్చి 30 ప్రభాతవార్త:** సింగరేణి పరిరక్షణ, కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ వర్కర్స్ యూనియన్ చేపట్టిన సింగరేణి హెడ్డాఫీస్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. కోల్ బెల్ట్ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన వేలాది మంది కార్మికులు, యూనియన్ కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు, హెడ్డాఫీసు చేరుకొని ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. పోర్లు దండాలతో విన్నూత రీతిలో నిరసన వ్యక్తం చేశారు. మూడు గంటలపాటు ధర్నా చేపట్టడంతో పోలీసులు అడ్డుకోవడంతో నేతలకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వివాదం, తోపులాట చోటుచేసుకోవడంతో హెడ్డాఫీసు ఏరియా ఉద్రిక్తంగా మారింది. సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ కె నారాయణ, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాతోపాటు యూనియన్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ తదితరులను పోలీసులు నిర్బంధించి 1 టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టులకు ముందు కార్మికులనుద్దేశించి సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ మాట్లాడారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన రూ. 50 వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలనీ, ఆ నిధులను ఎప్పుడు విడుదల చేస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త గనుల ప్రారంభంపై యాజమాన్యం చూపుతున్న నిర్లక్ష్యం సంస్థ మనుగడకే ముప్పు అని, ఏసీబీ విచారణ సాకుతో మెడికల్ బోర్డును నిలిపివేయడం కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడటమేనని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి సిరిని దోచుకుంటున్నాయని ధ్వజమెత్తారు. కార్మికుల కష్టంతో మనగడ సాగిస్తున్న సింగరేణి సంస్థ కార్మికులను నట్టేట ముంచేందుకు ప్రయత్నిస్తుందని, ఇందులో మితిమీరిన రాజకీయ జోక్యమే కారణం అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుంటే రాబోయే రోజుల్లో మరిన్ని గట్టి పోరాటాలు నిర్వహిస్తామని, అవసరమైతే సింగరేణి కార్యాలయాలను స్వాధీనం చేసుకొని తమ సత్తా చాటుతామని చెప్పారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ.. కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు, సొంత ఇంటి పథకం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్లర్క్ పోస్టులకు కోర్టు కేసులతో సంబంధం లేకుండా పరీక్షలు జరపాలని, 350 మంది డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. సింగరేణి ఏరియాలో కాంగ్రెస్కు ఓట్లు పడ్డాయి అంటే అది కేవలం సింగరేణి కార్మికుల వల్లే అనీ, కోరి తెచ్చుకున్న ప్రభుత్వం కార్మికుల నెత్తిన చెయ్యి పెడుతుందని మండిపడ్డారు. స్వాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మెడికల్ బోర్డు వల్ల సింగరేణికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతుందని ప్రకటించటం దుర్మార్గమని, కార్మిక సంక్షేమం కోసం ఆలోచన చేయాల్సిన పాలకులు లేనిపోని మాటలతో కార్మికులను మనస్థాపానికి గురి చేయటం మంచిది కాదని హితవు పలికారు. కొత్త గనులు ఏర్పాటు చేసే క్రమంలో ప్రైవేటు పెత్తనానికి స్వస్తి చెప్పి సింగరేణి కార్మికులతోనే బొగ్గు ఉత్పత్తిని చేయాలని, పాత పద్ధతిలోనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ... అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కార్మికుల గొంతుకగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ డిమాండ్లు నెరవేర్చకుంటే సింగరేణి వ్యాప్తంగా సమ్మె సైరన్ మోగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, నాయకులు మిర్యాల రంగయ్య, కె సారయ్య, వీరభద్రం, వైవి రావు, ముస్కె సమ్మయ్య, వంగ వెంకట్, జి వీరాస్వామి, ఎస్ వి రమణమూర్తి, వి మల్లికార్జున్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, కంచర్ల జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చెరువుని కబ్జా చేసిన ఆంధ్ర వాసులు

**ఆ పంచాయతీకి ఉన్నది ఒకే ఒక్క ఈ చెరువు**

**ఆరు కోట్ల రూపాయల విలువైన భూమి కబ్జా**

**కళ్ళు మూసుకున్న రెవెన్యూ... ఇరిగేషన్ శాఖలు**



**సత్తుపల్లి మార్చి 30 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుమారు 6 కోట్ల రూపాయలు విలువైన భూమిని ఆంధ్ర రాష్ట్రానికి చెందిన కొందరు కన్నేసి రెవెన్యూ అధికారులకి లక్షలాదిరూపాయలు ముట్టజెప్పి దొంగపాస్ పుస్తకాలు పొందివిలువైన భూమిని కబ్జా చేసుకున్నారు. ఈ చెరువును చూసినవారు ఎలా కబ్జా చేసి సాగు చేస్తున్నారని ముక్కున వేలేసుకుంటుంటే రెవెన్యూ శాఖ గాని, నీటిపారుదల శాఖ గాని, కన్నెత్తి చూడకపోవడం ఆ శాఖల తీరుపై రైతులు దుమ్మెత్తి పోస్తున్నారు. సత్తుపల్లి మండలం బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని పాకల గూడెం పంచాయతీలోని సత్యనారాయణపురం గ్రామంలో ఉన్న" వెనుక కుంటచెరువు" చరిత్ర. ఆ పంచాయతీలో ఉన్నది ఒకానొక ఈ చెరువు పూర్వీకులు సర్వేనెంబర్ 33 లో 34 ఎకరాలు విస్తీర్ణాన్ని చెరువు కింద కేటాయించారు. ఇట్టి చెరువు కింద ఆయకట్టు రైతులు దాదాపు 100 ఎకరాల పైగా భూములు సాగు చేసుకుంటూ జీవిస్తున్నారు. పై చెరువు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దుల్లో ఉండటం వల్ల ఆంధ్ర రాష్ట్రానికి చెందిన చింతంపల్లి గ్రామానికి చెందిన వాసులు ఈ చెరువుపై కన్నేసి ఎకరాకు 20 ఎకరాలు మేరకు రెవెన్యూ వారికి లక్షల రూపాయలుచెల్లించి దొంగ పాస్ పుస్తకాలు సృష్టించి వరి ,మొక్కజొన్న, పామాయిల్ పంటలువేసి సాగు చేసుకుంటూ అనుభవిస్తున్నారని ఆయా కట్టు రైతులు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందుకు ఫిర్యాదు చేశారు. పూర్వీకుల నుంచి ఈ చెరువు కింద పంటలుసాగుచేసుకుంటున్నా రైతాంగానికి చెరువు ను ఏకంగా కొందరు రెవెన్యూ అధికారులతో కొమ్మక్కై దాదాపు 20 ఎకరాలు మేరా కబ్జాకు గురికావడంతో ఆయకట్టు రైతులకు సాగునీరు అందక వేసిన పొలాలకు నీరు లేక ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ మొత్తానికి ఈ చెరువు ఒకే ఒక చెరువు కావడంతో దీన్ని గత ప్రభుత్వంలో మిషన్ కాకతీయ పథకం కింద 17 కోట్ల రూపాయలు హెచ్చించి అభివృద్ధి చేసి, చెరువు మట్టూ కందకం తవ్వినప్పటికీ ఈ కబ్జాదారులు చెరువు లోపల భాగంలో యధాప్రకారంగా పంటలు సాగు చేయటం రెవిన్యూ అధికారులు గానీ, ఇరిగేషన్ శాఖ అధికారులు గానీ పట్టించుకోకుండా కళ్ళు మూసుకుని ఉండటాన్ని విచిత్రంగా ఉందని ఆ ప్రాంతం రైతాంగం పేర్కొంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు ఫుల్ ట్యాంక్ లెవెల్ ప్రదేశాన్ని (ఎఫ్ టి ఎల్) గుర్తించి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

**తహసిల్దార్ వివరణ....**

బేతుపల్లి రెవిన్యూ పాకలగూడెం పంచాయ తీలోని సత్యనారాయణపురం గ్రామంలో ఉన్న వెనుకకుంట ఆక్రమణ విషయమై తాసిల్దార్ కుందూరు లక్ష్మీని శుక్రవారం ప్రభాతవార్త అడగ్గా ఆక్రమణదారులకు నోటీసులు పంపించి విచారణ చేస్తామని చెప్పారు.

# నిధులు జాప్యంతో ఆగిన నిర్మాణపు పనులు!

**నిర్మాణాలకు నిధుల మంజూరు ఇంకెన్నాళ్లు?**

**నిధులు లేమితో అసంపూర్తి పూర్తి పనులు**

**ఎన్ఆర్ జిఎస్ నిధులతో రెండు నిర్మాణాలు ప్రారంబం**

కారేపల్లి మార్చి 30 ప్రభాతవార్త

నూతన గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యాలయాల నిర్మాణాలు పూర్తయిన కొన్నిటికి కిటికీలు దర్వాజాలు ఏర్పాటు ఫ్లోరింగ్ పనులు మిగిలిపోవడంతో నేడు నిర్మాణం చేసుకున్న కార్యాలయాలు నిరుపయోగంగా మారాయి ప్రస్తుత సంవత్సరం. మార్చి నెలాఖరు వరకు నిధులు విడుదలవుతాయని ఆశించిన ఇప్పటివరకు ఎలాంటి నిధులు రాకపోవడంతో పంచాయితీ కార్యాలయాలు ప్రారంభం ఎప్పుడు జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.సింగరేణి మండలంలో నూతనంగా గ్రామ పంచాయతీల నిర్మాణాలు చేపట్టి నెలలు దాటుతున్న ఇప్పటివరకు పూర్తి కాకపోవడంతో నేడు నిర్మాణాలలో పిచ్చి మొక్కలు మొలచి నిరుపయోగంగా మారాయి. నూతన పంచాయతీ కార్యాలయాల నిర్మాణాలు పూర్తవుతాయా అనే సందేహం వస్తుంది. సంబంధిత కాంట్రాక్టర్లు మాత్రం మాకు నిధులు విడుదల చేస్తే వాటిని పూర్తి చేస్తామని పలువురు తెలుపుతున్నారు.గ్రామ పాలనలో కీలకమైన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేక ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామపంచాయతీ కార్యాలయాలు అద్దె భవనాలలో కొనసాగించవద్దని ఆయా పంచాయతీలలో పాఠశాలలో ఇతర శాఖల కార్యాలయాలు ఖాళీగా ఉంటే వాటిలో మార్చాలని ఆదేశించారు. ప్రస్తుతం కొన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలు పాఠశాలలో నిర్వహిస్తున్నారు.సింగరేణి మండలంలో 41 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 22పంచాయతీలకు శాశ్వత కార్యాలయాలుఉన్నాయి.ప్రారంభమైన పంచాయితీలు కార్యాలయాలు నిర్మాణంలో ఉన్న కూడా ఇప్పటివరకు నిధులు విడుదల కాకపోవడం తో సంబంధిత కాంట్రాక్టర్లు నిర్మాణ పనులు నత్త నడిపిన కొనసాగుతున్నాయి.గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి గతంలో బీఆర్ఎస్ సర్కారు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసింది. ఆయా గ్రామాల్లో పనులను ప్రారంభించారు. మండలంలో 202223 సంవత్సరంలో 19 గ్రాపంచాయతీలకు నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యాయి. వాటిలోబజ్జ తండా పాత కమలాపురం గాదెపాడు గ్రామపంచాయతీ కార్యాలయాలు పూర్తయి ప్రస్తుతం పనిచేస్తున్నాయి. సూర్య తండ కొత్త తండా గంగారం తండా పంచాయతీల నిర్మాణ పనులు ఇప్పటివరకు ప్రారంభించలేదు.ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలకు సంబంధిత కాంట్రాక్టర్లకు నిధులు విడుదల కాలేదు. ఇకపోతే గుట్ట కింద గుంపు మోట్లగూడెం కార్యాలయాలు ఫినిషింగ్ స్టేజ్ లో ఉండగా చిన్నమడెంపల్లి గుంపల్లిగూడెం రావోజి తండా ఎర్రబోడు రూఫ్ లేయిడ్ పూర్తయ్యాయి. కాగా మంగలి తండా గేట్ రేలకాయలపల్లి రూఫ్ లెవెల్ పూర్తయ్యాయి. ఎన్ఆర్ఈజీఎస్ కింద మండలంలో ఇటీవల ప్రారంభమైన ఆప్పాయి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయం స్లాబ్ పూర్తి కాగా కొమ్ముగూడెం పంచాయతీ కార్యాలయం రెంటల్ లెవల్ కు వచ్చింది.. అసంపూర్తి నిర్మాణాలలో ఒకటైన మంగలి తండా గ్రామపంచాయతీ నిర్మాణ కార్యాలయం గదులలో చెట్లు మొలిచి అద్వానంగా మారింది. నిర్మాణంలో ఉన్న పంచాయతీ కార్యాలయాల వద్ద పశువులను కట్టివేస్తున్నారు. పంచాయతీల భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా ఆగిపోవడంతో అధికారులతో పాటు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల ఐటీడీఏ పిఓసింగరేణి మండలం లోఐటీడీఏ పీవో పర్యటించగా అసంపూర్తి కార్యాలయాల విషయమై ప్రస్తావించగా స్థానిక సంస్థలకు సంబంధించి రెండు సంవత్సరాలుగా పాలకవర్గాలు లేకపోవడం వల్ల నిధులు విడుదల కావడంలో జాప్యమైందన్నారు ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యాయని మార్చి నెల ఆఖరి వరకు నిధులు విడుదల అవుతాయని తెలిపిన ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదు. కొత్త భవనాల నిర్మాణం పూర్తయితే గ్రామ స్థాయి పరిపాలన, డిజిటల్ సేవలు మెరుగుపడే అవకాశం ఉంది.






## లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

**గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఈరలాల్**

కారేపల్లి మార్చి 30 ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ భానోత్ హీరాలాల్ అన్నారు.ఉమ్మడి భాగ్యనగర్ తండా గ్రామపంచాయతి గాజుల తండా గ్రామం లో సోమవారం పఠాన్ సైదా బీ, ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని, గృహప్రవేశం చేశారు, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా



పాల్గొన్న భాగ్యనగర్ తండా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సొంత ఇంటి కల నెరవేర్చేలా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందన్నారు పేదవారి ఆత్మ గౌరవలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం లోని ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం పనిచేస్తూ, అన్ని వర్గాల కలల సాధనకు కృషి చేస్తుందని, మరి కొన్ని రోజుల్లనే మరో విడత ఇందిరమ్మ ఇళ్ళు మరింత మంది లబ్దిదారులకు అందించే దానికోసం వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ అసెంబ్లీ లో ప్రభుత్వం నకు విన్నవించారాని తెలిపారు, ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు గాంధీ, మాజీ ఎంపిటీసీ బానోత్ రాంచందర్, గుట్టకింది గుంపు మాజీ ఉప సర్పంచ్ గౌస్ పాషా, షేక్ అలీ, డీలర్ దళ్ సింగ్, రాంబాబు,పాషా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ హీరోస్ తో..వేసవికి చెక్.

**వేసవి వేడి చేస్తే..మేము కూల్ చేస్తాం.**

**బాడీ కూల్ గా ఉండాలంటే..కూల్ డ్రింక్స్ వద్దే వద్దు.**

**సమ్మర్ హీరోస్ ను సరియైన సమయానికి తీసుకుందాం.**

**సమ్మర్ నుంచి సంతోషంగా గట్టెక్కుదాం.**

**మీ కడుపును చల్ల బరుస్తామంటున్న సహజ పానీయాలు.**

**ఎక్కువగా నీరు త్రాగడం..తేలకపాటి ఆహారం తీసుకోవాలి..వైద్యులు.**

ఏన్కూరు,మార్చి 30, ప్రభాత వార్త :

వేడి వేడి రోజుకి పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్యంపై శ్రద్ధ అవసరమవుతోం ది.ఈ కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం కోసం చాలామంది కూల్ డ్రిం క్స్ వైపు మొగ్గు చూపుతున్న..నిపుణులు మాత్రం సహజమైన పానీయాలను తీసుకోవాలని సూచిస్తున్నారు...సమ్మర్ హీరోస్ గా.. పేరుగాంచిన కొన్ని సం ప్రదాయ ఆహారాలు..పానీయాలు..వేసవి నుంచి రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని సూచిస్తున్నారు.వేసవి వేడి పెరుగుతున్న శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం. .డీహైడ్రేషన్.. అలసట.. ఎసిడిటీ..వంటి సమస్యలు ఎక్కు వగా ఎదురవుతాయి.అయితే రోజువారి ఆహారంలో కొన్ని సహజ పానీయా లు..పండ్లు చేర్చుకుంటే..ఈ సమస్యలను సులభంగా తగ్గించుకోవచ్చు.సమ్మ ర్ లో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సరియైన ఆహారము..పానీయాలు..తీ సుకోవడం చాలా ముఖ్యమని వైద్యులు సూచిస్తున్నారు.కొబ్బరి నీరు..మజ్జి గ..పుచ్చకాయ.. దోసకాయ..నిమ్మరసం..సబ్జా గింజలు..పుదీనా వంటి పదా ర్థాలు శరీరాన్ని చల్ల బరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.వేసవిలో ఎక్కువగా నీరు తాగడం..తేలికపాటి ఆహారం తీసుకోవడం..చల్లని సహజ పానీయాల ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరాన్ని ఆరోగ్యంగా..తాజాగా ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**శరీరానికి చల్లదనాన్ని ఇచ్చేవి ఇవే...**

ముఖ్యంగా రాగి జావా..(తైద అంబలి )శరీరానికి చల్లదనాన్ని అందించడం తోపాటు దీర్ఘకాలిక శక్తిని ఇస్తుంది.అదేవిధంగా కొబ్బరినీరు సహజ ఎలక్ట్రో లైట్ గా పని చేసి డ్రీహైడ్రేషన్ ను నివారిస్తుంది.మజ్జిగ జీర్ణక్రియను మెరుగు పరిచి..శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది.అలాగే దోసకాయ.. పుచ్చకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉన్న పండ్లు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతాయి.నిమ్మ రసం అలసటను తగ్గించి తక్షణ శక్తిని అందిస్తుంది.వైద్య నిపుణుల ప్రకారం.. కూల్ డ్రింక్స్ కంటే..సహజంగా లభించే ఈ సైలెంట్ డాక్టర్లు శరీరానికి ఎలాంటి హాని లేకుండా చల్లదనాన్ని అందిస్తాయి.సరైన సమయానికి ఈ సమ్మర్ హీరో స్ ను తీసుకోవడం ద్వారా..శరీర వేడిని నియంత్రించవచ్చు.వేసవి వేడి ఎంత పెరిగినా..సహజ పానీయాలను ఆహారములో భాగం చేసుకుంటే..ఆరోగ్యం గా..ఉత్సాహంగా ఈ సీజన్ ను ఆనందంగా గడపవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

**వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి..**

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని పలువురు వైద్యులు సూచిస్తున్నారు.మిట్ట మధ్యాహ్నం ఎండలో తిరగకుండా..ఉదయాన్నే అంటే..11 గంటల సమయంలోపే పనులు ముగించుకోవాలని సూచిస్తున్నారు.వదులుగా ఉండే కాటన్ దుస్తులు..ధరిస్తే మంచిదని చెబుతున్నారు.శరీర ఉష్ణోగ్రత పెరగకుండా గొడుగులు ఉపయోగించాలని పేర్కొంటున్నారు.అంతేకాకుండా ద్రవపదార్థాలు..ఎక్కువగా ఉపయోగించాలని..చల్లటి నీరు..మజ్జిగ..కొబ్బరి నీళ్లు..లేదా ఓఆర్ఎస్ ద్రావణం..తాగితే శరీరానికి ఎంతో మేలుతో పాటు..వడదెబ్బ తగలకుండా కాపాడుకోవచ్చు అని చెబుతున్నారు.

**నీటి శాతం వేగంగా తగ్గకుండా..**

వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో శరీరంలో నీటి శాతం వేగంగా తగ్గు తుంది.దీనివలన డిహైడ్రేషన్..అలసట..తలనొప్పి..ఏసిడిటీ..నీరసం వంటి సమస్యలు సాధారణంగా కనిపిస్తాయి.ఈ సమస్యల నుంచి దూరంగా ఉండ టానికి రోజువారి ఆహారంలో సహజమైన చల్లని పదార్థాలను.. చేర్చుకోవడం అత్యవసరం.ముఖ్యంగా కొబ్బరి నీరు శరీరానికి తక్షణ శక్తిని అందించడం తో పాటు ఎలక్ట్రో లైట్స్ ను సమతుల్యం చేస్తుంది.ఇది డ్రి హైడ్రేషన్ ను నివారిం చడంలో అత్యంత ఉపయోగకరం.అలాగే మజ్జిగ..జీర్ణక్రియను మెరుగుపరిచి శరీరాన్ని చల్లగా ఉంచడానికి దోహదం చేస్తుంది.

**ఉష్ణోగ్రతను తగ్గించడంలో వీటికి సాటిలేవు..**

వేసవిలో పుచ్చకాయ..దోసకాయ..కీర వంటి నీటిశాతం ఎక్కువగా ఉండే పం డ్లు..కూరగాయలు తీసుకోవడం వలన శరీరం హైడ్రేట్ గా ఉంటుంది.ఇవి శరీ ర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడతాయి. అదేవిధంగా నిమ్మరసం..శ రీరానికి తక్షణ శక్తిని అందించి..అలసటను తగ్గిస్తుంది.సబ్జా గింజలు..శరీర వే డిని తగ్గించడంలో ప్రసిద్ధి.ఇవి చల్లని పానీయాలలో కలిపి తీసుకుంటే..మరిం త ప్రయోజనం కలుగుతుంది.ఇక పుదీనా..శరీరానికి తక్షణ చల్లదనాన్ని అం దించడమే కాకుండా జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది.పుదీనా జ్యూస్ లేదా.. చట్నీ రూపంలో తీసుకోవచ్చు.

**శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలి.**

**డాక్టర్ భూక్యా రాములు.**

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. ప్రతిరోజు మూడు నుంచి ఐదు లీటర్ల నీరు..జ్యూసులు..కొబ్బరి నీళ్ల తీసుకో వాలి.తేలికైన వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి.ఉదయం 11:00 గంటల లోపు..సాయంత్రం 4:00 గంటల తరువాత బయట పనులకు సమ యం కెటాయించుకోవడం మంచిది. కళ్లు తిరగడం..తలనొప్పి..వికారం వంటి వడదెబ్బ ప్రమాద సంకేతాలు గమనిస్తే..వెంటనే వైద్యులను సంప్రదించాలి. మీరు ఎక్కడికి వెళ్లినా..మీ సొంత నీళ్ల బాటిలను మీతో పాటు తీసు కెళ్లాలి. ఎందుకంటే బయట వాటర్ తాగితే..వేసవిలో మీకు సరిపడకపోవచ్చు.ఎండ లో వెళ్లాల్సి వస్తే..సన్ స్క్రీన్ ఉపయోగించడం ఉత్తమం.



# క్రీడా మైదానం లేదు ... ఇండోర్ స్టేడియం లేదు

*కేసముద్రం, మార్చి 30, ప్రభాతవార్త*

ఇటీవలే మున్సిపాలిటీగా నిలిచిన కేసముద్రం మండలం అన్ని హంగులతో మండల అభివృద్ధి లక్ష్యంగా రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. కేసముద్రంలో ఆసియా ఖండంలోనే పేరుగాంచిన వ్యవసాయ మార్కెట్ ఉంది. దీనికి తోడుగా సెంట్రల్ లైటింగ్. డిగ్రీ కాలేజ్.. పాలిటెక్నిక్ కాలేజ్.. 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి.. జూనియర్ కాలేజ్ గురుకులాలు... ఇలాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. కానీ క్రీడాకారులకు క్రీడ మైదానం లేక క్రీడాకారులు నిరుత్సాహానికి గురవుతున్నారు. క్రీడలకు పుట్టినిల్లుగా ఉన్న మండలంలో అనేకమంది క్రీడాకారులు బాస్కెట్బాల్, నెట్ బాల్, హాకీ, కోకో,కబడ్డీ క్రీడలలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అనేకమంది క్రీడాకారులు రాణిస్తూ ప్రభుత్వ ఉద్యోగాలలో పనిచేస్తున్నారు. మండలంలో ఆణిముత్యం లాంటి క్రీడాకారులు అనేకమంది ఉన్నప్పటికీ క్రీడా మైదానం లేక క్రీడలు ఆడలేక పోతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని కేసముద్రంలోఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని క్రీడాకారులు కోరుతున్నారు. ప్రతి సంవత్సరం హాకీ రాష్ట్రస్థాయిలో క్రీడలకు పెద్దపీట వేస్తున్న క్రమంలో క్రీడా మైదానం లేకపోయేసరికి క్రీడలు తమదైన శైలిలో నిర్వహించలేకపోతున్నారు. ఇటీవలే కేలో ఇండియా కోచింగ్ క్యాంప్ మండలానికి వచ్చినప్పటికీ కార్యరూపం మాత్రం దాల్చలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం క్రీడాకారులకు మినీ స్టేడియాన్ని, ఇండోర్ స్టేడియాన్ని నిర్మించి క్రీడాకారులకు పెద్దపీటవేయాలని ప్రజలు, క్రీడాకారులు కోరుకుంటున్నారు. ప్రజలకు వాకింగ్, వ్యాయామం, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయాలి. మైదానం లేకపోయేసరికి రోడ్ల వెంట వాకింగ్ చేస్తుంటే అనేక సందర్భాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగ సంఘటనలు ఉన్నాయి. ఇదిలా ఉండగా సరైన క్రీడామైదానం లేని కారణంగా క్రీడాకారులకు శిక్షణ ఇవ్వలేకపోతున్నామని దీనిని దృష్టిలో ఉంచుకొని కేసముద్రం హై స్కూల్ మైదానాన్ని చదనుచేసి క్రీడాకారులకు అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పిడి కొమ్ము రాజేందర్ విజ్ఞప్తి చేశారు.

# కాళేశ్వర దేవస్థాన డైరెక్టర్‌గా బీసుల నర్సయ్య నియామకం..

**మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన గారెపల్లి గ్రామస్తులు..దేవస్థాన అభివృద్ధికి కృషి చేస్తా...**

**నూతన డైరెక్టర్ బీసుల నర్సయ్య**

*కాటారం, మార్చి 30, ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థాన నూతన పాలకమండలి డైరెక్టర్‌గా గారెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీసుల నర్సయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో గారెపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. తమ గ్రామ వ్యక్తికి ఈ గౌరవప్రదమైన పదవి దక్కడం పట్ల గారెపల్లి గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. బీసుల నర్సయ్య నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి, అలాగే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుకి గారెపల్లి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ... పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని అనడానికి నర్సయ్య నియామకమే నిదర్శనమని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో కాళేశ్వర క్షేత్ర అభివృద్ధిలో నర్సయ్య చురుకైన పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మంత్రి శ్రీధర్ బాబుకి, శ్రీను బాబుకి బీసుల నర్సయ్య కృతజ్ఞతలు తెలుపుతూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



# ఏఐకేఎంఎస్ సభకు తరలి రావాలి

*గూడూరు, మార్చి 30, ప్రభాతవార్త*

వచ్చేనెల 4 నుండి రెండు రోజులపాటు గుంటూరులో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకెఎంఎస్) జాతీయ జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాపరెడ్డి కోరారు. ఈ మేరకు స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు



చేసిన కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూఈ జనరల్ కౌన్సిల్ లో దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం పరిస్థితులు పై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. దేశంలో రైతులు, కూలీలు, పీడిత ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పై, రైతాంగ పంటలకు గిట్టుబాటు ధరలకై ఏఐకేఎంఎస్ నిరంతరం ఉద్యమిస్తుందని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన పేదల బ్రతుకులు బాగుపడడం లేదని, వ్యవసాయక విప్లవ సాధనకై రైతులు, కూలీలు, పీడిత ప్రజలు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం ఎల్ ) న్యూడెమోక్రసీ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు జోగ రణధీర్ , సాంబరాజు, పడిగే శ్రీను, భూక్యా వాగ్య, పర్శా , జే మధు, ఎస్ కే బాబన్న, సాజిద్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించిన డిసిసి అధ్యక్షురాలు

*గూడూరు, మార్చి 30, ప్రభాతవార్త*

మండలంలోని గాజులగట్టు గ్రామంలో సోమవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో మానుకోట డిసిసి అధ్యక్షురాలు



భూక్య ఉమా మురళినాయక్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీలలో భాగంగా పేదలకు సొంత ఇంటి కల నెరవేరాలనే దృఢ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే మురళినాయక్ అండదండలతో నియోజకవర్గంలో మొదటి విడతలో అనేక మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, డిసిసి కార్యదర్శి కొమ్మాలు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపాల్ రెడ్డ, ఏఎంసి వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి, సర్పంచ్ బట్టు మోనికసుదీర్, ఉప సర్పంచ్ బోడ రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏలికట్టే వెంకన్న, మాజీ సర్పంచ్ పడిగే వసంత రమేష్, ఏలికట్టే కార్తీక్, చంద్రమోళి, డి ఎస్ బాలు, గుర్రం సుదర్శన్, వార్డు మెంబర్ కామగాని లతా శ్రీనివాస్, శ్రీనివాస్ చారి, సుభాష్, నాగరాజు, ప్రభాకర్, సాయి, ఏకాంబరం, జావిద్ పాషా పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత....

*కేసముద్రం మార్చి 30 ప్రభాతవార్త.....*

. మండలంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, ఉప్పరపల్లి పర్సన్ ఇంచార్జ్ జెనిగల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ ని కలిసి ఉప్పరపల్లి గ్రామ పరిధిలోని వడ్డెర కుంట ఆక్రమణకు గురి అయిందని వారికి వివరించి మరియు మా మత్స్యకారులు జీవనోపాధిని కోల్పోయామని తెలియజేసి, ఆక్రమణకు గురైన వడ్డెర కుంటను కబ్జాదారుల కోరల నుంచి విడిపించి, మా మత్స్యకారులకు జీవనోపాధిని కలిగించాలని వినతిపత్రం అందజేశారు. అడిషనల్ కలెక్టర్ వెంటనే స్పందించి వారం రోజులలో సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు భువనగిరి ఉప్పలయ్య, అంకిరెడ్డి యాకయ్య, శాగంటి రాములు, జెనిగల చంద్రయ్య, వెంకటేశ్వర్లు, వీరయ్య, సురేష్, వెంకన్న, లక్ష్మయ్య, రాజుకుమార్, రాజు, శ్రీనివాస్, ఉపేందర్



# సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం కొరకు కమిటీ

*కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామ శివారులో వీరబోయిన మదర్ దంపతులు స్వచ్ఛందంగా వితరణగా అందించిన స్థలంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం నిర్మించుట కొరకు ఆలయ నిర్మాణ కమిటీని



సోమవారం ఏర్పాటు చేశారు. రామకృష్ణాపురం, కామే పల్లి సర్పంచ్ లు అజ్మీర ద్వాలి, అజ్మీర బుల్లి, ఉప సర్పంచులు అజ్మీర బన్సీలాల్, అజ్మీర నాగమణి ఆధ్వర్యంలో తేజవత్ నందు సాధు, ఆంగోత్ రమేష్ సాధు సారధ్యంలో రెండు గ్రామాలకు చెందిగ్రామ పెద్దలు సమావేశమై 20 మందితో కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. గౌరవ సలహాదారులుగా భాగం రంగారావు, సూదనపు కోటయ్య, లీగల్ అడ్వైజర్ తాటిపల్లి వెంకటేశ్వరరావు, ఆంగోత్ వ్యవహరించనున్నారు. కమిటీ సభ్యులుగా అజ్మీర చిన్న, అజ్మీర హరి నాయక్, అజ్మీ ర రాందాస్ నాయక్, జర్పల రామారావు, అజ్మీర రవి, భూక్య శ్రీను నాయక్, గుగు లోత్ రాందాస్, అజ్మీర రాజు నాయక్, అజ్మీర లక్ష్మణ్, ధరావత్ రామచందర్, వాంకుడోత్ నరేష్, కొర్ర రాములు, అజ్మీర శివ, అజ్మీర అర్జున్, భూక్య రాజేష్, అజ్మీ ర రమేష్, జర్పల శ్రీహరి ఎంపిక కావడం జరిగింది. సకాలంలో శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయాన్ని నిర్మించేందుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. ఆలయం నిర్మాణానికి, అభివృద్ధికి దాత లతో పాటు, ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# కొత్త లింగాల క్రాస్ రోడ్ లో ఆశా వర్కర్ల రాస్తారోకో

**వేతనం పెంచి చెల్లించాలని డిమాండ్**

**అక్రమ అరెస్టులు, లాఠీచార్జి అమానుషం**

**జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, బాదావత్ శ్రీను**

*కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:*

ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారిలోనికామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ లో సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు సోమవారం రాస్తారోకో నిర్వహించారు. కనీస వేతన చట్టం ప్రకారం నెలకురూ.18వేలను జీతం గా చెల్లించాలని, అసెంబ్లీ ముట్టడికి వెళ్లిన కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను ప్రభుత్వం ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ, సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శ్రీనులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశ వర్కర్ల కు కనీస వేతనం ఇస్తామని చెప్పి అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో వారి గురించి మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కొరకు హైదరాబాద్ లో అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న సిఐటియు నాయకులు, ఆశ కార్యకర్తల నాయకులను అరెస్టు చేసి లాఠీచార్జి చేయటం సిగ్గుచేటని అన్నారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్ల మండల నాయకులు నరాటి నాగేశ్వరరావు, ఆశ వర్కర్ల సంఘం మండల నాయకులు హట్కర్ బుజ్జి, కొర్ర నీల, చీమల పుష్ప, మణి, ఆరోగ్యం, సామ కమల, సామ్రాజ్యం, పుష్ప, విజయ, నిర్మల, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

